

# సూర్య రేఖ
తెలుగు దినపత్రిక


## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం
సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 259 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | సోమవారం 26 జనవరి 2026 | వెల : 4/-




## రాజ్యాంగమే జాతీయ స్ఫూర్తి, దేశ ఐక్యతకు పునాది

- 77వ రిపబ్లిక్ డే సందర్భంగా జాతినుద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము
- దేశ ప్రజలమైన మనం స్వదేశంలో, విదేశాల్లో గణతంత్ర దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకోబోతున్నామని
- నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ వంటి అంశాలనూ రిపబ్లిక్ డే పరేడ్‌లో హైలైట్ కానున్నాయి.

## నోటిఫికేషన్‌కు ముందే
# పోరు

- నోటిఫికేషన్‌కు ముందే పురపోరుకు సిద్ధమైన కాంగ్రెస్, బీఆర్ఎస్
- పుర పోరులో గెలుపు తమదనే ధీమా వ్యక్తం చేస్తున్న పార్టీలు
- గత 10 ఏళ్లలో చేయని అభివృద్ధిని 2 సంవత్సరాల్లోనే చేసామన్న కాంగ్రెస్
- మున్సిపాలిటీ, కార్పోరేషన్‌కి సీనియర్ నాయకుడికి ఇన్‌ఛార్జిగా బాధ్యతలు
- వార్డుకు 5 లేదా ఆరుగురు అభ్యర్థులు



రాష్ట్రంలో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలకు పార్టీలన్నీ సిద్ధమవుతున్నాయి. ప్రత్యర్థి పార్టీలను ఎలా మట్టుబెట్టాలో ప్రణాళికలు రచిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తూ, అభిప్రాయాలు సేకరిస్తున్నాయి. గెలుపు గుర్రాల ఎంపికను చేపట్టేందుకు పార్టీలోని సీనియర్ నేతలకు బాధ్యతలను అప్పగిస్తున్నాయి. పుర పోరులో అన్నిం టా గెలుపు తమదేనంటూ ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే పురపోరుకు పార్టీలన్నీ సిద్ధమయ్యాయి. తప్పకుండా అత్యధిక స్థానాలు కైవసం చేసుకుని విజయ బావుటా ఎగరేస్తామని ధీమా వ్యక్తం - మిగతా3లో

## నువ్వా నేనా అంటున్న పార్టీలు



## కేసీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రాష్ట్రాన్ని దోచుకున్నారు

- "దోచుకున్నది పంచుకోవడంలో ఏర్పడిన విభేదాల కారణంగానే కేసీఆర్ కుటుంబం విచ్ఛిన్నమైంది
- కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు రెండూ డూప్ ఫైట్లు నిర్వహించుకుంటున్నాయి
- సింగరేణి సంస్థను గతంలో బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకుంటోంది

## జాగృతి పార్టీలో చేరండి..



- జాగృతిలో చేరితే మంచి పోస్ట్ ఇస్తా
- మహేశ్ గౌడ్‌కు కవిత ఆఫర్ కాంగ్రెస్ ఓడిపోయే పార్టీ
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత
- రానున్న ఎన్నికల్లో జాగృతి గెలువబోతుంది
- తనను బద్నాం చేసే పనిలో మహేశ్ గౌడ్ ఉన్నారు
- తాను కాంగ్రెస్‌లో చేరతానని మహేశ్ కుమార్ గౌడ్‌కు కల వచ్చిందా?




## ఢిల్లీలో 77వ రిపబ్లిక్ డే పరేడ్‌కు సర్వం సిద్ధం

- పూర్ణ స్వరాజ్ నుంచి గణతంత్రం వరకు
- భారత్ మహాప్రస్థానం ఇదే!
- ముఖ్య అతిథులుగా విచ్చేయనున్న 10వేల మంది
- 2500 మంది కళా ప్రదర్శనలకు రంగం సిద్ధం- తొలిసారిగా బ్యాటిల్ అరే ఫార్మేషన్‌లో ఆర్మీ విన్యాసాలు


## కుటుంబ బంధాలే దేశానికి పునాది

- మోదీని ఆకట్టుకున్న యూఏఈ 'ఇయర్ ఆఫ్ ద ఫ్యామిలీ' కాన్సెప్ట్
- యూఏఈ 'ఫ్యామిలీ ఇయర్' కార్యక్రమాన్ని ప్రశంసించిన ప్రధాని మోదీ
- ఇది భారత కుటుంబ వ్యవస్థతో సమానమని వ్యాఖ్య
- మన్ కీ బాత్‌లో గుజరాత్‌లోని చందంకి గ్రామ ప్రస్తావన
- గ్రామంలోని సామూహిక వంటగది వల్లే ఇళ్లలో వంట చేయరని వెల్లడి



## సింగరేణి స్కామ్‌లో సీఎం రేవంత్ సూత్రధారి

- హరీశ్ రావు సంచలన ఆరోపణలు
- సింగరేణిలో భారీ అవినీతి జరిగిందన్న హరీశ్ రావు
- సీఎం రేవంత్ సూత్రధారని, ఆయన బావమరిది లబ్ధిదారుడు
- సైట్ విజిట్ సర్టిఫికెట్ టెండర్లను రద్దు చేసి, సీబీఐ విచారణ జరపాలి
- సింగరేణి లాభాలను దాచిపెట్టి కార్మికుల బోనస్ తగ్గించారని విమర్శ
- అవినీతిపై కేంద్రం మౌనం వీడాలని, బీజేపీ-కాంగ్రెస్ కుమ్మక్కయ్యాయి
- సైట్ విజిట్ రూల్ పెట్టిన టెండర్లన్నీ రద్దు చేయాలి: హరీశ్ రావు
- ఆ నిబంధన తొలి లబ్దిదారు సృజన్ రెడ్డి అని ఆరోపణ
- బొగ్గు స్కాం బయటపెట్టినందుకు తమపై బురద జల్లుతున్నారు



హైదరాబాద్

సింగరేణి కాలరీస్‌లో భారీ అవినీతి జరిగిందని, దీని వెనుక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన ఆరోపణలు చేశారు. 'సైట్ విజిట్ సర్టిఫికెట్' నిబంధనతో జారీ చేసిన టెండర్లన్నింటినీ తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం మీడియాతో మాట్లాడిన ఆయన, ఈ కుంభకోణంపై జ్యుడీషియల్ లేదా సీబీఐ విచారణ జరపాలని కోరారు. ఈ కుంభకోణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే సూత్రధారి అని, ఆయన బావమరిది సృజన్ రెడ్డి ప్రధాన లబ్ధిదారుడని హరీశ్ రావు ఆరోపించారు. నైనీ టెండర్‌ను రద్దు చేయడమే ఇందులో తీవ్ర అక్రమాలు జరిగాయనడానికి నిదర్శనమని అన్నారు. సీఎంకు సన్నిహితులైన కాంట్రాక్టర్లకు ప్రయోజనం చేకూర్చేందుకే టెండర్ నిబంధనలను మార్చారని విమర్శించారు. జనవరి 2025లో ఎలాంటి సైట్ విజిట్ నిబంధన లేకుండా అంచనా వ్యయం - మిగతా3లో



## 2026 పోల్స్ కేవలం ఎన్నికలు కాదు

- ప్రజాస్వామ్య యుద్ధం : టీవీకే విజయ్
- మహాబలిపురంలో టీవీకే విజయ్ పార్టీ మీటింగ్
- అధికార పార్టీపై కీలక వ్యాఖ్యలు చేసిన విజయ్



## 'ఓటర్ల దినోత్సవమే నాటకం

- ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్న ఈసీ'
- మమత తీవ్ర విమర్శలు
- జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఎన్నికల కమిషన్‌పై మమతా ఫైర్
- బీజేపీ తరఫున పనిచేస్తున్న ఈసీ అంటూ ఘాటు ఆరోపణలు
- ప్రతిపక్షాలను బుల్డోజ్ చేస్తూ ప్రజాస్వామ్య పునాదులు ధ్వంసం చేస్తున్నారన్న వ్యాఖ్యలు

## జన సంద్రంగా
# మేడారం

### సమ్మక్క-సారలమ్మ జాతరకు పోటెత్తిన భక్తులు

- ఆదివారం సెలవు కావడంతో భారీగా తరలివచ్చిన భక్తులు
- సమ్మక్క, సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజు గద్దెలకు తాళాలు వేసిన అధికారులు
- గద్దెల బయట నుంచే మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు
- నీరు కలుషితం కాకుండా క్లోరినేషన్



మేడారం

మేడారం మహాజాతరకు భక్తుల రద్దీ కొనసాగుతోంది. ఈ నెల 28 నుంచి జాతర ఘనంగా ప్రారంభం అవుతుండటంతో గద్దెలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఇవాళ ఆదివారం కావడంతో ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు లక్షలాది మంది భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా పక్క రాష్ట్రాల నుంచి ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ వాహనాల్లో భక్తులు భారీగా తరలి వస్తున్నారు. జంపన్న వాగులో పుణ్య స్నానాలు ఆచరించి వన దేవతలకు చీర, సారె, పసుపు, కుంకుమలు సమర్పించి బంగారం మొక్కులు చెల్లించుకుంటున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలంలోనే కాకుండా అడవుల్లో మేకలు, కోళ్లను కోసుకొని చెట్ల కింద విడిది ఏర్పాటు - మిగతా3లో

# కొలిచేవారికి కొంగుబంగారంగా విరాజిల్లుతున్న రామాయంపేట చిత్తారమ్మ





**బోనాల ఊరేగింపులతో మారుమోగిన రామయంపేట..**

**రామయంపేట,జనవరి 25(సూర్యరేఖ)**భక్తి శ్రద్ధలతో ముంచెత్తిన జాతర ఉత్సవాలు ఎటుచూసినా కోలాహలండపోతరాజుల విన్యాసాలు శివశక్తుల పూనకాలు..పట్టణమంతా అమ్మవారి నామస్మరణతో మార్మోగింది. రామాయంపేట పట్టణం శ్రీచిత్తారమ్మ జాతర ఉత్సవాలతో భక్తి వైభవంగా వెలిగిపోయింది. కొలిచేవారికి కొంగుబంగారంగా దర్శనమిచ్చిన అమ్మవారి శోభ భక్తజన హృదయాలను పరవశింపజేసింది.తనువు పులకరించగా,మనస్సు ఆనందంతో ఉప్పొంగేలా చేసిన జాతర వాతావరణం పట్టణమంతా ఆధ్యాత్మిక కాంతులతో నింపింది.జాతర ఉత్సవాల్లో భాగంగా నేడు అమ్మవారికి వేలాది మహిళలు ఘనంగా బోనాల ఊరేగింపు నిర్వహించారు.తలపై బోనాలు మోస్తూ,అమ్మవారి నామస్మరణతో మహిళలు సాగిన ఊరేగింపు చూపరులను విశేషంగా ఆకట్టుకుంది.పోతరాజుల విన్యాసాలు,శివశక్తుల పూనకాలు,గావు కేకలు జాతరకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.యువకులు,చిన్నారులు ఆటపాటలతో ఉత్సాహంగా పాల్గొనగా,డీజే సాంగులతో సాగిన ఊరేగింపులు పట్టణానికి పండుగ శోభను తీసుకొచ్చాయి.కోలార్ బండితో పాటు తొట్టెల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. జాతర సందర్భంగా పట్టణమంతా భక్తిఆనందాల సమ్మేళనంగా మారింది.అమ్మవారి కరుణతో సుఖసంతోషాలు ప్రసాదించాలని భక్తులు ఆకాంక్షిస్తూ విశేష పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో పట్టణ ప్రజలు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని జాతర



ఉత్సవాలకు మరింత వైభవాన్ని చేకూర్చారు

# కలెక్టర్ సారు ఒకసారి చిన్న ఘనపూర్ ఐఎంఎల్ డిపోపై కన్నెయ్యండి సారు




**తెలిసి తెలియనట్టు వ్యవహరిస్తున్న డిపో డిఎం..**







**కొల్చారం,జనవరి25(సూర్యరేఖ)** మెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్న గణపూర్ గ్రామ శివారులో ఉన్న ఐఎంఎల్ డిపో ముందు నిరుద్యోగ యువకులు అమాలి పని కోసం ధర్నా చేసిన రోజులు ఎన్నో ఉన్నాయి.అమలి పని కోసం నిరుద్యో యువకులు కార్యాలయాల చుట్టూ తిరిగారు.కానీ ఇప్పుడు అమాలీలతో డిఎం కుమ్మక్కై వారసత్వం ఎలా నడిపిస్తున్నారని చిన్నగనాపూర్ యువనాయకులు ఆరోపిస్తున్నారు. గతంలోధర్నా చేసినప్పుడు డిఎం మాట్లాడుతూ. ఇప్పుడు అమలీ పోస్టులు ఖాళీ లేవు,ఎప్పుడైనా అవకాశం వస్తే చూస్తామని చెప్పి ప్రస్తుతం ఉన్న వారు పని చేసుకోవాలని,అప్పట్లో విలేకరుల సమావేశంలో తెలిపారు.ఇప్పుడు మాత్రం ఎందుకు మౌనంగా ఉంటున్నారు అనేది అర్థం కాలేక పోతుంది. వారసత్వం అసలే లేదని,చెప్పిన డిఎం ఇప్పుడు వారసత్వం ఎలా నడిపిస్తున్నారు. అసలు అమాలి పని గురించి డిఎం తెలుసా ఐఎంఎల్ డిపోలో హమాలీల పెత్తనమా అనేది ఆసక్తికరంగా మారుతుంది.ఇప్పటికైనా ఐఎంఎల్ డిపో మేనేజర్ వెంటనే స్పందించి వారసత్వం తీసేయాలని చిన్న ఘనపూర్ యువనాయకులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో డిపో ముందు ధర్నా చేస్తామని యువ నాయకులు ఆరోపిస్తున్నారు.నూతనంగా గెలిచిన స్థానిక సర్పంచ్ డిపో మేనేజర్ తో మాట్లాడి సమస్య పరిష్కారం చేయాలని చిన్న ఘనపూర్ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

**-డిపో డిఎం మౌనం ఎందుకు..**

గతంలో ఐఎంఎల్ డిపో ముందు ధర్నా చేసిన యువజన సంఘాల నాయకులకు వారసత్వం ఉండదని చెప్పిన డిఎం ఇప్పుడు వారసత్వం ఎలా నడిపిస్తున్నారని,నిరుద్యోగ యువకులు,చిన్న గణపురం యూనియన్ యువజన సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు

**-ఒక వైన్స్ కు 500 చొప్పున డిమాండ్..**


ఐఎంఎల్ డిపో నుంచి వైన్స్ లకు వెళ్తున్న ఒక వైన్స్ చొప్పున రూ.500డిపో మేనేజర్,డిపోలో పనిచేస్తున్న ఎక్సైజ్ అధికారులు వసూలు చేస్తున్నట్టు స్థానిక సమాచారం.దీనిపై జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే చిన్న ఘనపూర్ గ్రామ శివారులో ఉన్న ఐఎంఎల్ డిపోపై ఒక్కసారి కన్నెయ్యలని చిన్న ఘనపూర్ గ్రామ ప్రజలుకోరుతున్నారు.

**-ఐఎంఎల్ డిపో డిఎం వివరణ..**

చిన్న ఘనపూర్ ఐఎంఎల్ డిపో డిఎం నాగేశ్వరరావును "సూర్యరేఖ"చరవాణి ద్వారా వివరణ కోరెందుకుప్రయత్నించగా ఆయన అందుబాటులో లేకపోయారు.

# చిన్నారుల అశ్లీల వీడియోలు చూశారంటూ బెదిరింపులు

**హైదరాబాద్:** 'చిన్నారుల అశ్లీల వీడియోలు చూశారు.. మీపైన ఫిర్యాదు వచ్చింది. మీ ఫోన్ నంబర్, ఐపీ అడ్రస్‌లు మా వద్ద ఉన్నాయి. మేము చెప్పినట్టుగా డబ్బులు పంపకపోతే మీపై కేసులు నమోదు చేస్తాం'అని బెదిరింపు ఈమెయిల్స్‌తో కూడిన లేఖలను సైబర్ నేరగాళ్లు పంపుతున్నారు. కేంద్ర హోంశాఖకు చెందిన ఐ4సీ (ఇండియన్ సైబర్ క్రైం కోఆర్డినేషన్ సెంటర్) పేరిట దేశవ్యాప్తంగా వేలాది మందికి ఈ తరహా ఈమెయిల్స్ వస్తున్నాయని తెలిసింది. ఈ తరహా మెయిల్స్‌లో అధికారుల పేర్లు, వారి హోదాలు చట్టంలోని సెక్షన్లను కూడా జత చేస్తున్నట్టు అధికారులు పేర్కొన్నారు. అమాయకులను మరింత బురిడి కొట్టించేలా పలు దర్యాప్తు సంస్థల లోగోలను పైభాగంలో వాడి నిజమైన నోటీసుల మాదిరిగా వాటిని రూపొందిస్తున్నారని తెలిపారు. అయితే ఐ4సీ, ఇంటెలిజెన్స్ బ్యూరో, కస్టమ్స్‌తో పాటు ఇతర దర్యాప్తు సంస్థల పేరిట వచ్చే ఈ తరహా ఈమెయిల్స్ నమ్మి మోసపోవద్దని అధికారులు హెచ్చరించారు. ఏ ప్రభుత్వ ఏజెన్సీ ఇలాంటి ఈమెయిల్స్ పంపదని పేర్కొన్నారు. ఇలాంటి అనుమానాస్పద ఈమెయిల్స్‌తోపాటు వాటిలోని లింక్‌లపై ఎట్టిపరిస్థితుల్లోనూ క్లిక్ చేయవద్దని సూచించారు. ఇలాంటి అనుమానాస్పద ఈమెయిల్స్‌కు సంబంధించిన సమాచారాన్ని సైబర్ క్రైం పోలీసులకు తెలియజేయాలన్నారు.



## రాజ్యాంగమే జాతీయ స్ఫూర్తి, దేశ ఐక్యతకు పునాది



రాజ్యాంగ నిర్మాతలు రాజ్యాంగ నిబంధనల ద్వారా జాతీయ స్ఫూర్తికి, దేశ ఐక్యతకు బలమైన పునాదిని వేశారని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తెలిపారు. దేశ ప్రజలమైన మనం స్వదేశంలో, విదేశాల్లో గణతంత్ర దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకోబోతున్నామని స్పష్టం చేశారు. సోమవారం దేశం 77వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోనున్న నేపథ్యంలో ద్రౌపదీ ముర్ము ఆదివారం జాతినుద్దేశించి ప్రసంగించారు. మేడ్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ మిషన్, డిజిటల్ చెల్లింపులు, వ్యాక్సిన్ల ఉత్పత్తి, స్టార్టప్‌లకు మద్దతు, యూపీఐ విప్లవం, నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ వంటి అంశాలనూ రిపబ్లిక్ డే పరేడ్‌లో హైలైట్ కానున్నాయి. ఈ సందర్భంగా 2,500 మందికిపైగా కళాకారులు సాంస్కృతిక ప్రదర్శనలివ్వనున్నారు. మొత్తం 30 శకటాలు పరేడ్‌లో పాల్గొనగా, అందులో 17 శకటాలు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందినవి. మిగతా 13 శకటాలు కేంద్ర ప్రభుత్వ శాఖలకు చెందినవి. ఈసారి భారత గణతంత్ర దినోత్సవానికి యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు.

## 2026 పోల్స్ కేవలం ఎన్నికలు కాదు



తమిళనాడులో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు కేవలం పోటీగా కాకుండా అత్యంత కీలకమైన ప్రజాస్వామ్య యుద్ధంగా అభివర్ణించారు టీవీకే విజయ్. ఒత్తిళ్లకు తలొగ్గేది లేదని, దేనికీ రాజీపడే ప్రసక్తే లేదని పేర్కొన్నారు. అన్నాడీఎంకే ప్రత్యక్షంగా, డీఎంకే పరోక్షంగా బీజేపీకి సరెండర్ అయ్యాయని విమర్శించారు. తమిళనాడులో అవినీతి అంతానికి సమయం ఆసన్నమైందని చెప్పారు. డీఎంకే ప్రభుత్వాన్ని సాగనంపాల్సిన సమయం వచ్చిందని అన్నారు. ఆదివారం మహాబలిపురంలో నిర్వహించిన సభలో విజయ్ మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. 'ఇప్పుడు జరగబోయయేది కేవలం ఎన్నిక కాదు. ఒక ప్రజాస్వామ్య యుద్ధం. దీనికి నాయకత్వం వహించబోయే సేనాపతులు మీరే. ప్రస్తుతం అధికారంలో ఉన్న దుష్టశక్తిని, గతంలో రాష్ట్రాన్ని పాలించిన అవినీతి శక్తిని ఎదుర్కొనే ధైర్యం, దృఢ సంకల్పం కేవలం టీవీకేకు మాత్రమే ఉంది. ఏ దుష్ట లేదా అవినీతి శక్తి రెండు తమిళనాడును పాలించకూడదు. అలాంటి పార్టీలను నిజంగా ధైర్యంగా వ్యతిరేకించే ధైర్యం, ధృడ సంకల్పం కేవలం మాకు మాత్రమే ఉంది. ప్రజలను రక్షించడానికి, హాని తలపెట్టే వారి నుంచి ఈ నేలను కాపాడానికి మేం ఇక్కడ ఉన్నాం. అంతేకాకుండా రాజకీయ నిజాయితీకి కట్టుబడి ఉంటాం. మేం ఎవరి కోసమో లేదా దేనికోసమో ఎప్పటికీ రాజీ పడం' అని విజయ్ అన్నారు. ఎన్నికలు, పొత్తుల గురించి చాలా అంచనాలు వేస్తున్నారని, తనని కూడా తక్కువ చేసి మాట్లాడతున్నారని విజయ్ తెలిపారు. 'మా కోసం ఎవరూ నిలబడరని చెబుతున్నారు. ఇది మాకు కొత్త కాదు. గత 30 సంవత్సరాలుగా ఈ పార్టీలు మమ్మల్ని తక్కువ చేసి మాట్లాడుతున్నారు. కానీ ప్రజలు మమ్మల్ని స్పష్టంగా, నిర్ణయాత్మకంగా అంచనా వేశారు. దేశం దీనిని గమనిస్తోంది. ప్రజలు నాపైనే కాకుండా, నా చుట్టూ ఉన్నవారిపై కూడా నమ్మకం ఉంచాలి. ఈ నమ్మకం లేదని నేను చెప్పడం లేదు, కానీ మనం ఆ దిశగా ప్రవర్తించాలి, పని చేయాలి. ఎవరి కోసమో రాజీ పడకూడదు. మనం ఐక్యంగా ఉండాలి. మీలో ప్రతి ఒక్కరూ నాకు ముఖ్యమైనవారే. మీరే ముందుండి పోరాడే యోధులు' అని విజయ్ పేర్కొన్నారు.

**అధికార, ప్రతిపక్షంపై విజయ్ విమర్శలు**

అధికార డీఎంకే, ప్రతిపక్ష అన్నాడీఎంకేలను విజయ్ తీవ్రంగా విమర్శించారు. ఈ రెండు పార్టీ తమ వైఖరితో రాజీపడ్డాయని ఆరోపించారు. తమిళనాడులో గతంలో, ఇప్పుడు పాలిస్తున్న వారు బీజేపీకి బానిసలని విజయ్ విమర్శించారు. వారు తమ వేషధారణ కోల్పోకుండా ఆకర్షణీయమైన ప్రకటనలు చేస్తున్నారని అన్నారు. అన్నాండీఎంకే ప్రత్యక్షంగా, డీఎంకే పరోక్షంగా పొత్తు పెట్టుకుందని అన్నారు. ఇదే ప్రజల్లో నిరాశను సృష్టించిందని అన్నారు. కానీ ప్రజలు టీవీకే విశ్వాసం చూపించారని, పార్టీకి హృదయపూర్వకంగా స్పందించారని తెలిపారు. రాష్ట్ర రాజకీయాల్లో టీవీకే స్థానాన్ని ప్రజలు సరిగ్గా అర్థం చేసుకున్నారని అన్నారు. భారత ఎన్నికల సంఘం టీవీకే పార్టీకి 'విజిల్' గుర్తు కేటాయించింది. దీన్ని ఆయన ఇక్కడ ఆవిష్కరించారు. ఆ సమయంలో వేదికపై విజిల్‌ను ఊదాడు. 2019లో వచ్చిన తన చిత్రం విజిల్‌లో సినిమాలోని కప్పు ముఖ్యం బిగిల్ అని డైలాగ్ కూడా చెప్పారు.

## రొంపికుంటలో నిరుపేద కుటుంబానికి సహాయం



**కమాన్ పూర్ :** పెద్దపల్లి జిల్లాలోని కమాన్ పూర్ మండలంలో గల రొంపికుంట గ్రామంలోని ఓ నిరుపేద కుటుంబానికి చెందిన తాటికొండ సత్తయ్య, విమల దంపతుల ఇంటికి ఆదివారం సుందరం ఫౌండేషన్ వ్యవస్థాపాక అధ్యక్షుడు బోనాల వెంకటస్వామి వెళ్లి వారి పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులుతో పాటు రూ.వెయ్యి ఆర్థిక సాయంగా అందజేశారు. రొంపికుంట గ్రామానికి చెందిన గన్నెవరపు నర్సయ్య నిరుపేద కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేదని తెలపడంతోనే ఆ కుటుంబ పరిస్థితి తెలుసుకుని తమ వంతుగా సహకారం అందించినట్లు వెల్లడించారు. కష్టాల్లో ఉన్న పేద కుటుంబాలకు తమ సుందరం ఫౌండేషన్ అండగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సుందరం ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కన్నూరి నగేష్, సభ్యులు చెన్నోజు చంద్రశేఖర్, దాసరి రమేష్, సిద్ధు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడా రంగంలో రాణించాలి

క్రీడలపై యువత ఆసక్తి పెరగాలి..
ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలి..
క్రీడలతోనే శారీరక,మానసిక ఎదుగుదల..
ముదిరాజ్ సంఘం రాష్ట్ర చైర్మన్ బి.జ్ఞానేశ్వర్ ముదిరాజ్







**రాజేంద్రనగర్,జనవరి25 (సూర్యరేఖ)** యువత క్రీడలపై ఆసక్తి చూపాలని,క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని ముదిరాజ్ కార్పోరేషన్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ బి.జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు.గణతంత్ర్య దినోత్సవాలను పురస్కరించుకుని ఆది,సోమవారాలలో రాజేంద్ర నగర్ నవజ్యోతి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలను ఆదివారం ఆయన సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజిరెడ్డి,తో కలసి ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ. రాజేంద్రనగర్ నవజ్యోతి యూత్ క్లబ్ చాలా సంవత్సరాలుగా క్రీడాకారులను ప్రోత్సహిస్తు క్రీడాపోటీలను నిర్వహిస్తువస్తుందని ఇది శుభపరిణామమన్నారు.క్రీడలు మానసిక ప్రశాంతతతో పాటు దేహ ధారుడ్యాన్ని పెంచి యువత ఆరోగ్యంగా ఉండటానికి దోహదపడు తుందన్నారు.క్రీడల వల్ల దూర ప్రాంతాల వ్యక్తులతో స్నేహం ఏర్పడుతుందని అన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమన్నారు.క్రీడా పోటీలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని తమలోని నైపుణ్యాన్ని పెంపొందించుకోవాల న్నారు.క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని ప్రతి ఓటమి మరో గెలు పునకు నాంది కావాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహిం చడానికి సీఎం కప్ పోటీలను నిర్వహిస్తుందని,వాటిలో పాల్గొనాలనుకునే క్రీడా కారులు ఆన్ లైన్ లో తమ పేర్లను నమోదు చేసుకుని మండల నియోజకవర్గ,జిల్లా,రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలలో పాల్గొనాలన్నారు. క్రీడాకారులకు ఎలాంటి ప్రోత్సాహం కావాలన్నా తాను దగ్గరుండి అం దజేస్తానన్నారు. రాజేంద్రనగర్ నవజ్యోతి యూత్ క్లబ్ అధ్యక్షులు మంగలారం శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి శ్యామల గంగాధర్,క్రీడల కార్యదర్శి ఎం.ప్రవీణ్ కుమార్,లు మాట్లాడుతూ..వాలీబాల్ పోటీలను ఓపెన్ టు ఆల్ పేరుతో నిర్వహిస్తుండ గా 16 జట్లు పోటీలో పాల్గొంటున్నాయన్నారు. మొదటి స్థానంలో నిలిచిన జట్టుకురూ.10వేలు ట్రోఫిని ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.5వేలు ట్రోఫిని అందజేయడం జరుగుతుంద న్నారు. పాఠశాల స్థాయి విద్యార్థులకు నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలలో 14 జట్లు హాజరయ్యాయని,ఇందులో ప్రథమ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.5వేలు,ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.3వేలు అందజేయడం జరుగుం దన్నారు.ఈ కార్యక్రమంలో క్లబ్ సీనియర్ సభ్యులు వి.లక్ష్మీనారాయణ,ఎస్.శ్యామ్ దాస్,ఎస్. జగదీశ్వర్, మాజీ అధ్యక్షులు ఎం.ఎ.నయీమ్ బి.పద్మారావు, పి.ఈశ్వర్,డాక్టర్ ఎస్.అమరేందర్, ఎంకె.శ్యాంసన్,వేముల వెంకటేశం ఎస్.వెంకటేశ్, ఎ.భీమయ్య,క్లబ్ పాలకమండలి సభ్యులు పి. రవీందర్ మురళీమోహన్ ఈ.శ్రీకాంత్,జస్వంత్,ఎం. వినయ్ కుమార్,సాయి సందీప్ డి.నర్సింహ్మ రాజు, హరినాథ్,లతో పాటు పీర్లగూడెం జంగయ్య.టి సుశీల్ కుమార్ ఎం.పుష్పాకర్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ పౌరులకు రాజ్యాంగం అందించిన శక్తివంతమైన ఆయుధం "ఓటు హక్కు"

బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్





**మంచిర్యాల,జనవరి25(సూర్యరేఖ)**దేశ పౌరులకు భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ఎంతో విలువైనదని,18 సం॥లు వయస్సు కలిగిన ప్రతి ఒక్కరు తమ వివరాలు నమోదు చేసుకొని ఓటు హక్కు పొంది ఎన్నికల సమయంలో ఖచ్చితంగా వినియోగించుకోవాలని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ అన్నారు.ఆదివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో నిర్వహించిన 16వ జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్,జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు,జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య,జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి శంకర్, ప్రోగ్రాం అధికారి ప్రసాద్,లతో కలిసి పాల్గొన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా వీడియో ద్వారా భారత ఎన్నికల సంఘం కమీషనర్ జ్ఞానేష్ కుమార్ సందేశాన్ని అందించారు.ఈ సందర్భంగా బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మాట్లాడుతూ...1950 జనవరి 25వ తేదీన ఎలాంటి ప్రలోభాలకు తావు లేకుండా ఎన్నికలు నిర్వహించడానికి ఎన్నికల సంఘం స్థాపించబడిందని ప్రపంచంలోనే మన దేశం అతి పెద్ద ప్రజాస్వామ్యం కలిగి ఉందని అన్నారు. మనదేశంలో వేలు మీద పడే సిరా చుక్క ద్వారా మాత్రమే ప్రభుత్వాలు మారతాయని18 సంవత్సరాలు నిండిన యువ ఓటర్లు ఓటు నమోదు చేసుకొని వినియోగించుకోవాలని,ఓటు హక్కు పొందిన ప్రతి ఒక్కరు తమ ఓటు వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు.ఒక్క ఓటుతో గెలుపు, ఓటములు స్థానాలు మారుతాయని తెలిపారు. యువ ఓటర్లు తమ స్నేహితులు, బంధువులు కుటుంబ సభ్యులు ఖచ్చితంగా ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రోత్సహించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో అర్హత గల వారు స్వచ్ఛందంగా పారదర్శకంగా నిస్పక్షపాతంగా నిర్భయంగా ఎలాంటి ప్రలోభాలకులోను కాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.అనంతరం 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని "నా భారతదేశం-నా ఓటు" అనే నినాదంతో అధికారులు సిబ్బందితో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు.ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకున్న సీనియర్ సిటిజన్స్, యంగ్ ఓటర్స్,దివ్యాంగ ఓటర్లు,ఓటు హక్కు నమోదు చేయడానికి కృషి చేసిన ఉత్తమ బూత్ స్థాయి అధికారులు,స్వీప్ నోడల్ ఆఫీసర్, ఓటు హక్కు వినియోగంపై ప్రచారం చేసిన కళాజాత బృందాన్ని,లక్షెట్టిపేట,హాజీపూర్ తహసిల్దార్లను శాలువాతో సత్కరించి జ్ఞాపికలు,ధ్రువపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు మాజీ నేత పుల్లూరి ప్రసాద్ రావుకు స్వగ్రామంలో ఆత్మీయ సన్మానం



**జూలపల్లి :** ఇటీవల పోలీసులకు లొంగిపోయిన మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటి సభ్యుడు పుల్లూరి ప్రసాద్ రావు అలియాస్ చంద్రన్న, శంకరన్నకు పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలం వడ్కాపూర్‌లో ఆదివారం గ్రామస్తులు ఆత్మీయంగా గజమాలతో సన్మానం చేశారు. ఆయన దాదాపు 45 ఏండ్ల తర్వాత అజ్ఞాతం వీడి జనజీవన స్రవంతిలో కలిశారు. ప్రసాద్ రావు తన సొంతింటికి వెళ్లి మురిసి పోయారు. తాను చదువుకున్న బడిలో అప్పటి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. చిన్ననాటి మిత్రులు, బంధువులను కలిశారు. గ్రామస్తులను ఆత్మీయంగా పలకరిస్తూ మంచి చెడులు తెల్లుకున్నారు. కార్యక్రమంలో పుల్లూరి ప్రశాంతి, ఏఎంసీ మాజీ చైర్మన్ కంది చొక్కా రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్ రావు, నాయకులు మాంకాలి తిరుపతి, మొగురం రాజేశం, ఎర్రోళ్ల రాములు, అడప లక్ష్మణ్, ఆకుల రాజయ్య, చెన్నమనేని విద్యాసాగర్ రావు, కంది మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జన సంద్రంగా మేడారం

-మొదటిపేజీ తరువాయి

చేసుకుంటున్నారు. అటవీ ప్రాంతంలో స్వచ్ఛమైన ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ సంతోషంగా కుటుంబాలతో సేద తీరుతున్నారు. భక్తులు బస్సులు, కార్లు, డీసీఎంలు ఇలా ప్రైవేటు వాహనాల్లో ఒకేసారి రావడంతో తాడ్వాయి-మేడారం దారిలో ట్రాఫిక్ ఏర్పడి నెమ్మదిగా కదులుతున్నాయి. నీరు కలుషితం కాకుండా క్లోరినేషన్ : మరో రెండు రోజుల్లో వనదేవతల మహాజాతర వైభవంగా ప్రారంభం కానుంది. జాతరకు ముందే భక్తుల రద్దీ యధావిధిగా కొనసాగుతూనే ఉంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారి గద్దెలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్, ఎస్పీ సుధీర్ రాంనాథ్ రేయింబవళ్లు అక్కడే ఉండి ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. క్యూలైన్లలో భక్తులు ఇబ్బందులు పడకుండా అధికారులు చర్యలు చేపట్టారు. జాతరకు వచ్చే బాలింతలు పిల్లలకు పాలిచ్చేందుకు ప్రత్యేక గదులను ఏర్పాటు చేశారు. జంపన్నవాగు పొడువునా వాటర్ ట్యాపులు, మహిళలు దుస్తులు మార్చుకునేందుకు ప్రత్యేక గదులను ఏర్పాటు చేశారు. వాగులో జలాలు కలుషితం కాకుండా నిరంతరం క్లోరినేషన్ చేపడుతున్నారు.

ఇక మేడారంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్టాండ్‌ను మంత్రి సీతక్కతో కలిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. మహా జాతరకు భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో 4 వేల స్పెషల్ బస్సులను రాష్ట్ర నలుమూలల నుంచీ నడుపుతున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అవసరాన్ని బట్టి బస్సులు సంఖ్యను పెంచేందుకు రవాణా శాఖ సిద్ధంగా ఉందని వెల్లడించారు. మహాజాతరకు వచ్చే మహిళలు ఉచిత బస్సులను వినియోగించుకోవాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. మహాజాతరకు మరో రెండు రోజులే సమయం ఉండడంతో అధికారులు తుది ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. పారిశుధ్య నిర్వహణ నుంచి నిరంతర నీటి సరఫరా వరకూ ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టారు.

మేడారం జాతరలో చిన్నారులు, వృద్ధులు తప్పిపోకుండా పోలీసు శాఖ వినూత్నంగా చేపట్టిన మేడారం 2.0లో భాగంగా టీజీ క్వెస్ట్ విధానాన్ని అమలు చేస్తోంది. కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత డ్రోన్ల వ్యవస్థ సహకారంతో దారి తప్పిపోయిన వారిని గుర్తించి కుటుంబ సభ్యుల చెంతకు చేర్చడం కోసం చిల్డ్రన్ ట్రాకింగ్ మానిటరింగ్ సిస్టమ్ (సీటీఎంఎస్) రూపొందించారు. రాష్ట్రం నలుమూలల నుంచి మేడారం వచ్చే మార్గాల్లోనే రిస్ట్ బ్యాండ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వాటిలో పిల్లలు, వృద్ధుల పేరు, సంరక్షకుడి పేరు, ఫోన్ నంబర్ నమోదు చేసుకొని క్యూఆర్ కోడ్ ముద్రించిన రిస్ట్ బ్యాండ్‌ను చేతికి వేస్తున్నారు. జాతరలో తప్పిపోతే దాన్ని స్కాన్ చేసి సులువుగా చిరునామా తెలియడంతో కుటుంబ సభ్యులకు అప్పగించే ప్రక్రియ చేపడతారు.

**రిస్ట్ బ్యాండ్ వేసే కేంద్రాలు ఇవే :** హనుమకొండలోని హయగ్రీవాచారి మైదానం, వరంగల్, కాజీపేట రైల్వే స్టేషన్లు, ఉప్పల్, హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్, కరీంనగర్, పరకాల, పెద్దపల్లి, మంథని, ఏటూరునాగారం, కాటారం బస్టాండ్లు.

## జాగృతి పార్టీలో చేరండి..



**హైదరాబాద్ :** టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌కు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక సూచన చేశారు. మహేశ్ కుమార్ గౌడ్‌ను జాగృతి పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. జాగృతిలో చేరితే ఆయనకు మంచి పోస్ట్ ఇస్తానంటూ ఆఫర్ చేశారు. ఆదివారం నాడు హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో మీడియాతో కవిత మాట్లాడారు.

**కాంగ్రెస్ ఓడిపోయే పార్టీ..**

తనను కాంగ్రెస్‌లో చేర్చుకోమని టీపీసీసీ అధ్యక్షుడు అంటున్నారని కవిత అన్నారు. అసలు తానేందుకు కాంగ్రెస్‌లో చేరతాను..? అంటూ ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయే పార్టీ అని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో జాగృతి గెలువబోతుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. తనను బద్నాం చేసే పనిలో మహేశ్ గౌడ్ ఉన్నారని ఆరోపించారు. తాను కాంగ్రెస్‌లో చేరతానని మహేశ్ కుమార్ గౌడ్‌కు కల వచ్చిందా..? అని ఎద్దేవా చేశారు. ఆయన మానసిక పరిస్థితి చెక్ చేసుకోవాలని హితవు పలికారు. బలమైన రాజకీయ పార్టీగా జాగృతిని మార్చే ప్రయత్నం చేస్తున్నానని కవిత పేర్కొన్నారు.

**సృజన్‌రెడ్డికి కాంట్రాక్ట్‌లు ఇప్పించిందే హరీశ్‌రావు...**

మాజీ మంత్రి హరీశ్‌రావు టార్గెట్‌గా కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. 'సృజన్ రెడ్డికి కాంట్రాక్టులు ఇప్పించింది హరీశ్‌రావే. సృజన్‌రెడ్డి పెద్ద తిమింగలంగా మారటానికి ఆయనే కారణం. సృజన్‌రెడ్డి.. రేవంత్‌రెడ్డి బావమరిది అని హరీశ్‌రావుకు అప్పుడు తెలియదా..?. ఆయన తవ్విన గుంతలో మాజీ మంత్రి కేటీఆర్ పడటం బాధాకరం. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు లేఖ రాయనని హరీశ్‌రావు అనటం దళిత ఉప ముఖ్యమంత్రిని అవమానించటమే. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి మాత్రమే లేఖ రాస్తానని హరీశ్‌రావు అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అడగకుండా రాష్ట్రానికి సీబీఐ ఎలా వస్తుంది..?. సీనియర్ అయిన హరీశ్‌రావుకు ఈవిషయం తెలియదా?. 2014 నుంచి జరిగిన సింగరేణి టెండర్లపై విచారణ జరపాలని ఆయన అంటున్నారు. అంటే కేసీఆర్ పాలనపైనా హరీశ్‌రావు విచారణ కోరుతున్నట్లే కదా..?' అని కవిత ప్రశ్నల వర్షం కురిపించారు.

**హరీశ్‌రావు బాధ కమీషన్ల కోసమే..**

'హరీశ్‌రావు లేఖ రాయగానే కిషన్‌రెడ్డి మీటింగ్ పెడుతున్నారు. హరీశ్‌రావు బాధ అంతా ఆయన కమీషన్ల కోసమే. ఆయనకు చెందిన కంపెనీకి సింగరేణి టెండర్ ఎలా వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న బొగ్గు గనులను తెలంగాణకు కేటాయించటానికి కిషన్‌రెడ్డి చొరవ తీసుకోవాలి. బీఆర్ఎస్ కాంట్రాక్టర్ల పక్షాన మాట్లాడటం బాధాకరం. జీతాలు ఇవ్వటానికి కూడా సింగరేణి వద్ద నిధులు లేవు. జాగృతి రెండేళ్లుగా సింగరేణి టెండర్లపై మాట్లాడుతుంటే భట్టి విక్రమార్క కనీసం స్పందించలేదు. సింగరేణికి చెందిన 25టెండర్లలో ఎక్కువ బీఆర్ఎస్ నేతలకు చెందిన కంపెనీలకే దక్కాయి. ఓబీ వర్క్స్‌కు సైట్ విజిట్ సర్టిఫికెట్ విధానం తీసుకురావడం కాంగ్రెస్ చేసిన పెద్ద తప్పు. సింగరేణి కార్మికుల కోసం జాగృతి పోరాటం చేస్తుంది' అని కవిత స్పష్టం చేశారు.

## కేసీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రాష్ట్రాన్ని దోచుకున్నారు



**కొత్తగూడెం (సింగరేణి):** మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రాష్ట్రాన్ని దోచుకున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన భాజపా కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. "దోచుకున్నది పంచుకోవడంలో ఏర్పడిన విభేదాల కారణంగానే కేసీఆర్ కుటుంబం విచ్ఛిన్నమైంది. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు రెండూ డూప్ ఫైట్లు నిర్వహించుకుంటున్నాయి. సింగరేణి సంస్థను గతంలో బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకుంటోంది. డబ్బు కోసం పార్టీలు మారుస్తూ రాజ్యాంగానికి తూట్లు పట్టిస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు మున్సిపాలిటీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని" అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో భాజపా అభ్యర్థులు పోటీ చేయాలని ఆ పార్టీ నిర్ణయించిందన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసి కాషాయం జెండాను ఎగురవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# నాంపల్లి అగ్నిప్రమాద మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం ఇవ్వాలి

జీవన్ సింగ్.



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి25 (సూర్యరేఖ)** నాంపల్లిలోని ఫర్నిచర్ దుకాణంలో జరిగిన అగ్నిప్రమాద ఘటన నేపథ్యంలో మృతుల కుటుంబాలకు రూ.50 లక్షల చొప్పున దుకాణ యజమాని ద్వారా మరో 50 లక్షల చొప్పున కోటి రూపాయల పరిహారం ఇప్పించాలని బీఆర్ఎస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గం ఇంచార్జ్ ఠాకూర్ జీవన్ సింగ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన పార్టీ నాయకులతో కలసి ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జీవన్ సింగ్ మాట్లాడుతూ...అగ్నిప్రమాదం అత్యంత దురదృష్టకరమని ఘటనలో ఐదుగురు మరణించడం బాధాకరమని అన్నారు.ఇలాంటి ఘటనలు మరోసారి జరగకుండా ప్రభుత్వం,వివిధ విభాగాల అధికారులు కఠిన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.భావి కాలంలో కుటుంబాలకు అండగా ఉండవలసిన వారు కొందరి నిలక్ష్యానికి బలిఅయ్యారని ఆవేదన వ్యక్తం చేసారు.గతంలో చార్మినార్ ప్రాంతంలో జరిగిన ఘటనను మరువకందనే ఈ ఘటన జరగడం అత్యంత బాధాకరమని ఆందోళన వ్యక్తం చేసారు.భావన నిర్మాణ సమయంలో ప్రభుత్వ అధికారులు లంచాలకు మరిగి తీసుకోవలసిన జాగ్రత్తలు పాటించక పోవడం వల్ల ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు కోటి చొప్పున పరిహారం ఇవ్వాలని,బాధిత కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించి,అన్ని రకాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్వాన్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గున్నాల రంగారెడ్డి శివరాత్రి రాములు, సత్యనారాయణ లంగర్ హౌస్, మీరంపల్లి సత్యనారాయణ పటేల్,నరసింహ చారి, వినోద్,సోమచారి,రాజ్ కుమార్,టిల్లు తదితర నాయకులు పాల్గొన్నారు.

## మా అమ్మను గెలిపించండి

న్యాయవాది మొయిజ్ విజ్ఞప్తి



**జహీరాబాద్,జనవరి25(సూర్యరేఖ) :** మా అమ్మను గెలిపించి సేవ చేసుకునే భాగ్యం కల్పించాలని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపాలిటీ 24 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి హసీనా బేగం కుమారుడు న్యాయవాది మొయిజ్ విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..స్థానిక ప్రజల మద్దుతూ కూడగడుతూ ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని వివరించడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన తన తల్లి హసీనా బేగంకు అవకాశం ఇవ్వాలని కోరారు.కాలనీ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి కుల మతాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా సేవ చేసే భాగ్యం ఇవ్వాలన్నారు.

## అందరి సంక్షేమం,అభివృద్ధి మోదీ ప్రభుత్వ మార్గం..



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి25(సూర్యరేఖ)** భారత దేశాని నరేంద్రమోదీ ప్రధాని అయినప్పుడు ముస్లీం సమాజంలో చాలా భయాలు ఉండేవని,కానీ అతను సమిషీ అభివృద్ధిపై తన దృష్టిని ఉంచాడని తెలంగాణ భారతీయ జనతా పార్టీ జియాగూడ డివిజన్ మాజీ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్ తెలిపారు.ఈ సందర్భంగా వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ౹బీజేపీ అంటే ఓకే వర్గానిది కాదు,అందరికీ అభివృద్ధి ఇది మోదీ ప్రభూత్వ మార్గం అని తెలిపారు.ఇళ్ళు కట్టుకడితే ప్రతి ఓక్కరికి నిర్మించబడినదని,మరుగు దోడ్ల కడితే ప్రతి ఓక్కరికి నిర్మించబడినదని,జనన్ ఖాతాలు ప్రతి ఓక్కరు తెలిచారని,కిసాన్ సమ్మాన్ నిధి ఇచ్చినప్పుడు రైతులందరికి అందిందని ఏలాంటి తారతమ్యం లేదని వెంకటేష్ యాదవ్ పేర్కోన్నారు.అభివృద్దిలో హిందు ముస్లీం అని ఎక్కడ చర్చ జరుగలేదని,రామ రాజ్యమంటే ఇదేనని వెంకటేష్ యాదవ్ అన్నారు.దేశంలో భారతీయ జనతా పార్టీ సబ్ కా సాత్,సబ్ కా వికాస్ అనే ఒక్క మాటతో భారత ప్రధాని నరేంద్రమోడి సారద్యంలో స్వయసమృద్ది భారతంగా రూపాంతరం చేందుతూ ప్రపంపచ దేశాల సరసన ఆదర్షంగా నిలిచిందని వెంకటేష్ యాదవ్ తెలిపారు.

# రాయికల్ లో పుట్టగొడుగుల యూనిట్ కు రూ.లక్ష సబ్సిడీ లోన్





- జిల్లా పట్టు పరిశ్రమ అధికారి గడ్డం శ్యాంప్రసాద్

**రాయికల్,జనవరి25(సూర్యరేఖ) :** జగిత్యాల జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ జగిత్యాల జిల్లా రాయికల్ లోని రైతు కుర్మ ప్రభాకర్ పుట్టగొడుగుల పెంపక కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన అధికారి మాట్లాడుతూ..పుట్టగొడుగులలో విటమిన్-బి కాపర్,పొటాషియం, జింక్ వంటి ఖనిజాలతో పాటు యాంటీ ఆక్సిడంట్స్ ఉండటం వల్ల గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని క్యాన్సర్,షుగర్ లను నిరోధిస్తుందని తెలిపారు. ఎంయిడిహెచ్ పథకంలో భాగంగా పుట్టగొడుగుల పెంపకంపై ఒక యూనిట్ కు రూ.లక్ష సబ్సిడీ అందజేస్తున్నట్లు తెలిపారు.ఒక రైతుకు గరిష్టంగా 5 యూనిట్లు అనగా రూ.5 లక్షల సబ్సిడీ అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా రైతు ప్రభాకర్ 100 బ్యాగ్ లలో మిల్కీ రకపు పుట్టగొడుగుల పెంపకం చేపట్టానని 1 కేజీ విత్తనం నుంచి 12 కేజీ పుట్టగొడుగులను ఉత్పత్తి చేస్తున్నానని,ఒక కేజీ రూ.300 నుంచి రూ.400 లకు మార్కెట్లో విక్రయిస్తున్నానని,45 రోజుల్లో పంట చేతికొస్తుందని తెలిపారు.ఆసక్తి గల రైతులు ఉద్యాన అధికారులకు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా జిల్లా ఉద్యాన అధికారి సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి గడ్డం శ్యాంప్రసాద్, నియోజకవర్గ ఉద్యాన అధికారి కందుకూరి స్వాతి,మైక్రో ఇరిగేషన్ ఇంజనీరు సాయి,ఉద్యాన విస్తరణ అధికారి రాజేష్ రైతులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు 'ప్రజాసేవ' వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ చేయూత



**మందమర్రి,జనవరి25(సూర్యరేఖ)** అనారోగ్యంతో బాధపడుతూ వైద్యానికి డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న మహిళ దీనస్థితిని తెలుసుకొని వారికి అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు. పట్టణంలోని ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ సభ్యులు,పట్టణానికి చెందిన షాబెర ఆరోగ్య సమస్యతో మందులకు,వైద్య ఖర్చులకు డబ్బులు లేక తీవ్ర ఇబ్బందిగా ఉందని స్థానికులు ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీస్ సంస్థకు సమాచారం అందించగా స్పందించిన సభ్యులు ఆదివారం ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ అజిమొద్దీన్ మాట్లాడుతూ..అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధ మహిళ వైద్య ఖర్చులకు తమ వంతుగా దాతల సహకారంతో ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు.బాధిత కుటుంబానికి ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.అలాగే పట్టణ పరిసర ప్రాంతాల్లోని నిరుపేదలు,వృద్ధులు అత్యవసర సేవల కోసం తమ సంస్థను సంప్రదిస్తే సంస్థ పరంగా వారిని ఆదుకొని అండగా నిలుస్తామన్నారు.ఈ సందర్భంగా వృద్ధ మహిళ వైద్య ఖర్చులకు ముందుకు వచ్చి ఆర్థిక సాయం చేసిన బుదారపు ఉదయ్ కిరణ్ ను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు సుద్దాల ప్రభు దేవ్,జిల్లా అధ్యక్షుడు నందిపాట రాజ్ కుమార్,సభ్యులు ఎండి జావిద్ పాషా,చరణ్,రాము,తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు పుష్ప గుచ్ఛం అందచేసిన జగిత్యాల్ జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్



**రాయికల్,జనవరి25(సూర్య రేఖ) :** జగిత్యాల్ జిల్లా రాయికల్ పట్టణంలో శనివారం రాష్ట్ర సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ పలు అభివృద్ధి పనులు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బొద్దుల శివకుమార్, కస్తూరి శాలువతో సన్మానం చేసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



**ఖమ్మం,జనవరి25(సూర్య రేఖ) :** కల్లూరు మున్సిపాలిటీలో జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.సబ్ కలెక్టర్ కార్యాలయంలో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ..ఇది పౌరులలో ఓటు హక్కు అవగాహన కల్పించడానికి ముఖ్యమైన రోజని,భారత ఎన్నికల సంఘం 1950 జనవరి 25న స్థాపించబడిందని,2011లో మొదటిసారిగా ఈ దినోత్సవాన్ని ప్రారంభించారని తెలిపారు.ఓటర్ల స్వయం గుర్తింపు,ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేలా చేయడానికి ఈ రోజును ఎంచుకున్నారన్నారు.ప్రాముఖ్యత ప్రజాస్వామ్యంలో ఓటు అతి పెద్ద పండుగ అని,అర్హులైన అందరూ ఓటు వేయాలని ప్రోత్సహించడం ముఖ్యంగా యువతను ఎన్నికల్లో పాల్గొనేలా చేయడం ఇందుకు ప్రధాన లక్ష్యమన్నారు.ఓటరు జాబితాలు మెరుగుపరచడం,కొత్త ఓటర్లకు ఐడీ కార్డులు పంపిణీ చేయడం జరుగుతాయన్నారు. ర్యాలీలు,శిభిరాలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు.పాఠశాలలు,కళాశాలల్లో విద్యార్థులకు ఓటు హక్కు గురించి తెలియజేశారు.ఈ సందర్భంగా ముగ్గుల కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ఓటర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పులి సాంబశివుడు,రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## దామరగిద్ద కేజీబీవీలో జాతీయ ఓటర్ల దినోత్సవం



**దామరగిద్ద,జనవరి25(సూర్య రేఖ) :** దామరగిద్ద మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల ఆవరణలో 16 వ జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల తహశీల్దార్ మాట్లాడుతూ..ఓటు ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించారు.భారత రాజ్యాంగం ప్రకారం 21 సంవత్సరాలు నిండిన ధనవంతులకు మాత్రమే కల్పించి,తరువాత దాన్ని 18 సంవత్సరాలు నిండిన ప్రతి పేద,మధ్య తరగతి,కుల,మత,లింగభేదం లేకుండా రాజ్యాంగం సవరించి ప్రతి భారతీయ పౌరునికి ఓటు హక్కును భారత రాజ్యంగము కల్పించిందన్నారు.ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఉప తహశీల్దార్ ఆర్.ప్రవీణ్ కుమార్,మండల గిర్దవర్లు పి.బాలరాజ్, వెంకట రమణ అశ్విన్ ఆంజనేయులు సతీష్ నాగమణి లక్ష్మి జీపీఓలు రాములు యాదయ్య,శ్రీనివాస్ రెడ్డి,శ్రీనివాస్,ఉత్తమ బీఎల్ఓలు శారద లక్మమ్మ, కనుకప్ప,వెంకటమ్మ,శారదా,రవి,మొగులమడ్కా,కాన్కుర్తి,ఆసనపల్లి,క్యాతనపల్లి,దామరగిద్ద ఈట్లాపూర్ సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాయికల్ మున్సిపల్ ఎన్నికల బరిలో జనసేన పార్టీ



**రాయికల్,జనవరి25 (సూర్యరేఖ) :** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలతో రాష్ట్ర నాయకత్వ సూచనల మేరకు తెలంగాణలో జరిగే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలో జనసేన పార్టీ తరుపున గట్టిగా పోటీ చేయడానికి సిద్ధమవుతోంది.ఈ ఎన్నికల నేపథ్యంలో రాయికల్ పట్టణ పరిధిలోని పార్టీ శ్రేణులతో జనసేన పార్టీ జగిత్యాల ఇంచార్జ్ బెక్కం జనార్ధన్,జగిత్యాల రూరల్ మండలం అధ్యక్షులు బొల్లి రాము (అడ్ ఆక్ కమిటీ సభ్యులు),బెక్కం ప్రవీణ్,పీఓసీ సభ్యులు (అడ్ ఆక్ సభ్యులు) ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో రాయికల్ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొని స్వాగతం పలుకుతూ శాలువా కప్పి సత్కరించారు.అనంతరం ఈ సమావేశంలో ఇంచార్జి బెక్కం జనార్ధన్ మాట్లాడుతూ..రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ పాత్ర,ప్రజల సమస్యలపై పార్టీ తీసుకునే పోరాటం,యువత,మహిళలకు జనసేన పార్టీ ఇచ్చే ప్రాధాన్యత గురించి వివరించారు.ప్రజలకు జవాబుదారీతనం కలిగిన,అవినీతిరహిత పాలన అందించడమే జనసేన పార్టీ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.రాయికల్ మండలం మున్సిపాలిటీ పరిధిలోని ఉన్న 12 వార్డులలో జనసేన పార్టీ తరఫున అభ్యర్థులు పోటీ చేయడానికి ముందుకు రావడం సంతోషకరమని తెలియజేశారు.ప్రతి వార్డులో పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేసి,జనసేన పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని,రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీ బలమైన శక్తిగా నిలవనుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాశవేణి హేమలత,బత్తిని బాబు గౌడ్,చవన్ శ్రీనివాస్,ఆల్లె పవన్,గంగ దారి గంగాధర్ (నందు),పోన్నం రాకేష్,బాలరాజు,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాడే నాయకులకే విజయం కల్పించాలి

**ఎంసిపిఐయు పార్టీ అభ్యర్థులనే గెలిపించాలి..**
**హామీలు ఇచ్చి మోసం చేసిన అధికార పార్టీలకు గుణపాఠం చెప్పాలి..**
**ఎంసిపిఐయు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్**



**బెల్లంపల్లి,జనవరి25(సూర్యరేఖ)** ఎంసిపిఐయు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ జిల్లా సహాయకార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడారు.రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల కోసం కేసులు కూడా లెక్కచేయకుండా,నిత్యం ప్రజల వెంటే ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతున్న ఎంసిపిఐయు పార్టీ నాయకులను గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బెల్లంపల్లి పట్టణ మున్సిపాలిటీ పరిధిలో దాదాపు ఎనిమిది వార్డుల్లో ఎంసిపిఐయు పార్టీ పోటీలో ఉంటుందని తెలిపారు.కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం,ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చింది ఏమీలేదని ఆయన విమర్శించారు.ఇంటింటి మహిళకు రూ.2500 వృద్ధులు వికలాంగులు వితంతువులకు పెన్షన్ల పెంపు,కల్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు,ఇప్పుడు మళ్లీ ఎన్నికలు వచ్చాయని, ప్రజలకు అండగా ఉంటామని చెప్పుకుంటూ గల్లీ గల్లీ తిరుగుతూ ప్రజలను మభ్యపెడుతున్నాయని అన్నారు. ఇప్పుడు ప్రజలు ఆలోచించాల్సిన సమయం వచ్చిందని,కేవలం మాటలతో కాదుచర్యలతో ప్రజల కోసం నిలబడే నాయకులనే గెలిపించాలని పసులేటి వెంకటేష్ పిలుపునిచ్చారు. ప్రజల మధ్యలో ఉంటూ,రోజూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న ఎంసిపిఐయు పార్టీ నాయకులను బెల్లంపల్లి పట్టణ మున్సిపాలిటీలో వార్డు కౌన్సిలర్లుగా గెలిపించాలని ఆయన కోరారు.

# ఓటు ద్వారానే సుస్థిరమైన ప్రభుత్వం







**జాతీయ ఓటరు దినోత్సవంలో ప్రజాస్వామ్య విలువలపై అవగాహన..**
**సబ్ కలెక్టర్ మనోజ్**

**బెల్లంపల్లి,జనవరి25(సూర్యరేఖ)** వేసే ఒక్క ఓటు ద్వారానే సుస్థిరమైన, బాధ్యతాయుతమైన ప్రభుత్వం ఏర్పడుతుందని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ అన్నారు.జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని బెల్లంపల్లి పట్టణంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత పవిత్రమైనదని తెలిపారు.ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించి నచ్చిన వ్యక్తిని చట్టసభలకు ఎన్నుకోవడం ద్వారా దేశ భవిష్యత్తు నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారన్నారు.ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని,ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా,ఎలాంటి భయభ్రాంతులు లేకుండా నిర్వహించడమే ప్రజాస్వామ్యానికి పునాది అని పేర్కొన్నారు.తాహసిల్దార్ మాట్లాడుతూ...ఓటరు నమోదు ప్రక్రియలో యువత చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.ఓటు హక్కు కేవలం హక్కు మాత్రమే కాక బాధ్యత కూడా అని తెలిపారు.ప్రజలు తమ ఓటు విలువను గుర్తించి నిర్లక్ష్యం చేయకుండా ఓటు వేయాలని కోరారు.మెండల్ విద్యాధికారి(ఎంఈఓ) మాట్లాడుతూ...విద్యార్థుల నుంచే ప్రజాస్వామ్య విలువలు అలవర్చాలని అన్నారు.పాఠశాల స్థాయిలోనే ఓటు ప్రాధాన్యతపై అవగాహన కల్పిస్తే భవిష్యత్తులో బాధ్యతాయుతమైన పౌరులు తయారవుతారని చెప్పారు.యువత ఓటు హక్కు వినియోగంలో ముందుండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు,సబ్ కలెక్టర్ మనోజ్ తాహసిల్దార్ ఎల్ కృష్ణ,ఎంఈఓ పోశయ్య ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని వక్తలు పిలుపునిచ్చారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్ర ఆయుధం





**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్,జనవరి25 (సూర్యరేఖ)** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధమని,18 సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ఆదివార మెదక్ జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయం నుండి బాలుర జూనియర్ పాఠశాల మరియు కళాశాల మైదానం వరకు 16 వ జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురష్కరించుకొని ర్యాలి నిర్వహించారు.కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు పాల్గొన్నారు.జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా జిల్లా అధికారులు ఓటర్ల అందరిచే ఎన్నికల్లోఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు అనంతరం 16వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా కళాశాల మైదానం గ్రౌండ్లో నందు ఏర్పాటు చేసిన సమా వేశంలో కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని అందరు ఓటు హక్కు ప్రాధాన్యతను గుర్తించాలని,ప్రతి ఒక్కరు ఓటు హక్కుపై అవగాహనా కలిపించికోవాలని సూచించారు. పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావడంతో పాటు, ఎన్నికల్లో విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. 18సంవత్సరాలు పూర్తి అయిన ఎనిమిది మందికి ఓటు హక్కు కలిపిస్తూ బ్యాడ్జీలు పంపిణి చేశారు. ప్రజాస్వామ్యంలో 85 సంవత్సరాల నుండి ఓటు హక్కు వినియోగించుకున్న 03మంది సీనియర్ సిటిజన్స్ కు ఈ సందర్భంగా శాలువాలతో సన్మానం చేశారు.ఓటరు అవగాహనా కార్యక్రమా లలో విస్తృతంగా పాల్గొని అత్యుత్తమ ప్రతిమ కనబరిచిన



వారికి సర్టిఫికేట్ లు ప్రదానం చేసారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్,అదనపు ఎస్పీ మహేందర్,మెదక్ ఆర్డిఓ రమాదేవి,జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి విజయ, వ్యవసాయ అధికారి దేవకుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,ఇంటర్మీడియట్ అధికారి మాధవి తాహసిల్దార్ లక్ష్మణ్ బాబు, ఎన్నికల తాహసిల్దార్ గఫార్,డీఎస్పీ ప్రసన్నకుమార్,జిల్లా పౌర సంబంధాల అధికారి రామచంద్ర రాజు,అన్ని శాఖల అధికారులు ఉద్యోగులు విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి..

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్,జనవరి25(సూర్యరేఖ)** గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. జిల్లా కేంద్రంలోని పోలీసు పెరేడ్ గ్రౌండ్ లో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను ఆదివారం జిల్లా అదనపు ఎస్పీ మహేందర్,మెదక్ ఆర్డిఓ రమాదేవి,లతో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ...77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని, స్టేజి మైకూ, పార్కింగ్, సంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ,త్రాగు నీరు విద్యుత్ శకటాల ప్రదర్శన వందన సమర్పణ,ఉపన్యాసం,చివరగా ముగింపు వరకు వీక్షకులకు ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వ అన్ని శాఖల అధికారుల సమన్వయంతో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ రెవెన్యూశాఖ అధికారులు ఉన్నారు.

## కామారెడ్డి జిల్లా కేంద్రంలో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం..



**కామారెడ్డి,జనవరి25(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆదివారం 8వ వార్డు హౌసింగ్ బోర్డ్ కాలనీలో జనసేన పార్టీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీకి చెందిన కామారెడ్డి బిచ్కుంద బాన్సువాడ ఎల్లారెడ్డి మున్సిపాలిటీలకు సంబంధించిన జనసైనికులు హాజరయ్యారు.8వ వార్డు జనసేన పార్టీ అభ్యర్థి నర్సాగౌడ్,జనసేన పార్టీ నాయకులు నక్క మల్లేశం,దినేష్,జీవన్ నాయక్, శ్రీకాంత్ తో కలిసి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా నర్సాగౌడ్ విలేకరులతో మాట్లాడుతూ...జిల్లా కేంద్రంలోని పలు వార్డుల్లో జనసేన పార్టీ ఎన్నికల్లో పోటీలో పోటీ చేస్తుందని,జనసేన కార్యకర్తలు అభిమానులు సహకారంతో పోటీ చేస్తున్న వార్డుల్లో గెలుపు దిశగా పనిచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు నక్క మల్లేశం,జాజారీ దినేష్,మల్లేశం, జీవన్ నాయక్,శ్రీకాంత్,కోలా శరత్,లింగంపేట్ మల్లికార్జున్,బిచ్కుంద పవన్ కళ్యాణ్,సుభాష్,రాజ్ కుమార్,పలువురు పాల్గొన్నారు.

# బాలికల విద్య దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది..

**విద్యే లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ సేవా కార్యక్రమం..**
**బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ..**
**యూత్ కాంగ్రెస్ నాయకులు అరకాల రమేష్**




**చెన్నూర్,జనవరి 25(సూర్యరేఖ)**బాలికల విద్య సామాజిక మార్పుకు నాంది,అది దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని యూత్ కాంగ్రెస్ నాయకులు అరకాల రమేష్ అన్నారు. అంతర్జాతీయ విద్యాదినోత్సవం మరియు బాలికల దినోత్సవం సందర్భంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భీమారం గ్రామంలోని కొత్తగూడెం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్ మరియు స్టేషనరీ సామగ్రిని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు అరకాల రమేష్ మాట్లాడుతూ...విద్యే సమాజాభివృద్ధికి మూలాధారం అని,బాలికల విద్యకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా దేశ భవిష్యత్తు మరింత బలపడుతుందని తెలిపారు.పేద మరియు మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు అరకాల రమేష్,అయిత అనూషనరేష్,ఆవిడపు రవితేజ, సంధన వేణి అజయ్ కుమార్,పూసాల కిరణ్య బాబు,సాయితేజ గౌడ్ ప్రసాద్,బాణేష్,సమ్మయ్యతో పాటు స్థానిక మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్,జనవరి25(సూర్యరేఖ)** ఉప్పల్ స్వరూప్ నగర్ లోని కలిగిరి వేంకటేశ్వర స్వామి దేవాలయం బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామి వారి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా భక్తుల కోలహలం మధ్య ఘనంగా జరిగింది.కళ్యాణ మహోత్సవంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు.ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ...ఆ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని ఘనంగా సత్కరించగా అర్చకులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రామంతపూర్ చిన్నచెరువు ఆనంద్ నగర్ లో పర్యటించిన డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్

**ఉప్పల్,జనవరి25(సూర్యరేఖ)**రామంతాపూర్ చిన్న చెరువు,ఆనంద్ నగర్ లో రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్ గడప గడపకు ప్రజా ప్రభుత్వం కార్యక్రమం ఉత్సాహంగా సాగుతోంది.డివిజన్ ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమంటూ అనునిత్యం పర్యటిస్తూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు.రామంతాపూర్ చిన్న చెరువు మురికి నీటితో నిండి పోయిందని,చెరువులోని మురికి వల్ల దోమలు విపరీతమై ప్రజలకు ఇబ్బందికరంగా మారిందని స్థానికులు వివరించారు. అండర్ గ్రౌండ్ డేనేజీ మంచినీళ్లు మురికి నీళ్లుగా వస్తున్నాయని,ఎవరు పట్టించుకోవడం లేదని తెలిపారు.వెంటనే స్పందించిన మహ్మద్ రఫీక్ మాట్లాడుతూ. సమస్యలన్నిటిని ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్





మందుముల పరమేశ్వర్ రెడ్డి, సంబంధిత అధికారులకు దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని తెలియడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రతినిధి మొహమ్మద్ తోఫిక్,రామంతపూర్ డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సంధ్యారాణి మొగిలి లింగం,గంగపుత్ర భాస్కర్,అంగాల సందీప్,మెట్టు గౌడ్,హరీష్ గౌడ్,టాబ్బుస్సుమ్ బేగం లఘుసాని శ్రీనివాస్ గౌడ్,కేబుల్ అశోక్ నరసింహ,మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శులు సచిన్,తోట శంకర్,ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మహమ్మద్ షకీల్,రాజ్ కుమార్,రవి, సూరి,ఐకాన్ ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి స్వామి,శివ, సదన్ కుమార్,మమ్మద్ నయీమ్,చోటు బాయ్,శివరాజ్, ఎండీ జాంగిర్,ఎన్ఎస్ యుఐ సాయి,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన కంఠారెడ్డి తిరుపతిరెడ్డి



**నిజాంపేట,జనవరి25(సూర్యరేఖ)** మండల పరిధిలోని కల్వకుంట గ్రామానికి చెందిన మ్యాకల నర్సవ్వ అనారోగ్యంతో మరణించిన విషయాన్ని వారి కుటుంబ పరిస్థితిని స్థానిక గ్రామ సర్పంచ్ అందె కొండల్ రెడ్డి ద్వారా తెలుసుకున్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరు పతి రెడ్డి వెంటనే స్పందించి స్థానికుల ద్వారా రూ.5వేల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో రాంచంద్రా రెడ్డి మాధవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్‌కు బస్సు సౌకర్యం కల్పించాలని వినతి..



**నిజాంపేట,జనవరి25(సూర్యరేఖ)** మండలం రాంపూర్ గ్రామం మీదుగా బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని కోరుతూ గ్రామస్థులు కామారెడ్డి డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు.రాంపూర్ నుంచి సిద్దిపేట భూంపల్లి చౌరస్తా,దుబ్బాక వరకు బస్సులు నడపాలని వారు విన్నవించారు.గతంలో నడిచిన బస్సు సర్వీసులు నిలిచిపోవడంతో విద్యార్థులు నిత్యం ప్రయాణించే వారు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. డిపో మేనేజర్ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జామియా ఆయేషా సిద్ధిఖా లిల్ బనాత్ సాలానా జల్సాలో ప్రత్యేక అతిథిగా పాల్గొన్న ఇర్షాద్ ఖాన్



**ఉప్పల్,జనవరి25(సూర్యరేఖ)** ఉప్పల్ బస్ డిపో సమీపంలోని న్యూబండి కన్వెన్షన్ హాల్‌లో జామియా ఆయేషా సిద్ధిఖా లిల్ బనాత్ ఆధ్వర్యంలో నిర్వహించిన 5వ వార్షిక మహా సాలానా జల్సా ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ఉప్పల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు,సామాజిక సేవకులు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్)ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఖురాన్ మజీద్ హిఫ్జ్ పూర్తి చేసిన విద్యార్థినులకు అస్నాద్‌ల పంపిణీతో పాటు బుఖారీ షరీఫ్ ఖతమ్ నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన హజ్రత్ అక్దస్ మౌలానా సయ్యద్ అహ్మద్ ఖిజర్ షా సాహెబ్ మసూదీ(దా.బ.)దినీ విద్య,నైతిక విలువలు మరియు సమాజ అభివృద్ధిలో విద్య పాత్రపై వివరించారు.ప్రత్యేక అతిథిగా పాల్గొన్న ఇర్షాద్ ఖాన్ మాట్లాడుతూ...“సమాజ భవిష్యత్తును నిర్మించడంలో విద్య కీలకమైనది. ముఖ్యంగా బాలికల దినీ విద్యకు ఇలాంటి సంస్థలు ఎంతో అవసరం.జామియా ఆయేషా సిద్ధిఖా లిల్ బనాత్ చేస్తున్న సేవలు ప్రశంసనీయం”అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ అమర్ సింగ్,మాజీ డిప్యూటీ మేయర్ శివకుమార్, కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ తుంగతుర్తి రవి,అలాగే మజర్, ఇర్ఫాన్, నూర్-ఉల్-అమీన్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ప్రముఖ ఉలేమా-ఎ-కిరామ్,మత పెద్దలు,స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పార్టీకి కాదు మనిషికి మద్దతు 28వ వార్డుకు ప్రజల మనిషి ఆలీ భాయ్ కావాలి



**బెల్లంపల్లి,జనవరి25(సూర్యరేఖ)** బెల్లంపల్లి నియోజకవర్గం 28వ వార్డులో ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించిన బీఆర్ఎస్ నాయకుడు ఆలీ భాయ్ నజియా బేగం తమ కౌన్సిలర్‌గా గెలవాలని స్థానికులు బలంగా కోరుకుంటున్నారు. ఆయన బీఆర్ఎస్ నాయకుడైనా పార్టీ కోసమో రాజకీయ లాభాల కోసమో కాకుండా, మనిషి కోసం మనిషిగా చేసిన సేవలకే తాము మద్దతు ఇస్తున్నామని ప్రజలు ఈ సందర్భంగా తెలిపారు.కులమతాలకు అతీతంగా అందరితో కలిసిమెలిసి పనిచేస్తూ,ఏ సమస్య చెప్పిన వెంటనే స్పందించి, అవసరమైతే తన సొంత డబ్బులు ఖర్చు పెట్టి మరీ ప్రజలకు సహాయం చేసిన నాయకుడు ఆలీ భాయ్ అని వార్డు ప్రజలు అంటున్నారు. ఎలక్షన్ల సమయంలో మాత్రమే కనిపించే నాయకులు కాదు, ప్రతి రోజు ప్రజల మధ్య ఉంటూ సమస్యలను పరిష్కరించే నాయకుడు కావాలని, అలాంటి వ్యక్తి ఆలీ భాయ్ మాత్రమేనని వారు అభిప్రాయపడుతున్నారు. ప్రజల మనిషిగా నిలిచిన ఆలీ భాయ్ ఉంటేనే 28వ వార్డు నిజమైన అభివృద్ధి దిశగా ముందుకెళ్తుందనే నమ్మకం తమకుందని స్థానికులు వెల్లడిస్తున్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవాలి..

మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు



**మెదక్,జనవరి25(సూర్యరేఖ)** గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆదివారం జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణంలోని పరేడ్ గ్రౌండ్‌లో పరేడ్ రిహార్సల్స్ నిర్వహించారు.ఈ రిహార్సల్స్‌ను జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ పరిశీలించారు.పరేడ్‌లో పాల్గొన్న పోలీస్ అధికారులు,సిబ్బంది క్రమశిక్షణతో పాల్గొన్నారు. కార్యక్రమం సజావుగా నిర్వహించేందుకు అవసరమైన సూచనలు,భద్రతా ఏర్పాట్లపై ఆయన మార్గదర్శకాలు అందించారు.గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా సురక్షితంగా నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీలు ప్రసన్న కుమార్,రంగానాయక్,సీఐ జార్జ్,ఆర్ఐ శైలేందర్,ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప్పల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షునిగా ఈగ అంజయ్య,ఉపాధ్యక్షునిగా బోరంపేట జయకృష్ణ, మంద శేఖర్,లు ఎన్నిక.



**ఉప్పల్,జనవరి25(సూర్యరేఖ)** ఉప్పల్ ముదిరాజ్ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఉప్పల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షునిగా ఈగ అంజయ్య ముదిరాజ్, ఉపాధ్యక్షునిగా బోరంపేట జయకృష్ణ ముదిరాజ్, మంద శేఖర్ ముదిరాజ్,ప్రధాన కార్యదర్శిగా తలారి వినయ ముదిరాజ్, కోశాధికారిగా ఈగ శేఖర్ ముదిరాజ్ ఎన్నికయ్యారు. సలహాదారులుగా బోరంపేట రమేష్ ముదిరాజ్,మహంకాళి నరసింహ ముదిరాజ్, ఈశ్వరయ్య ముదిరాజ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పలువురు నేతలు కొత్త కమిటీ నేతలకు సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ ముదిరాజ్ సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మండలాభివృద్ధికి సహకరిస్తాం..

ఎమ్మెల్యే రోహిత్ రావు




**నిజాంపేట,జనవరి25(సూర్యరేఖ)** మండల అభివృద్ధికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు.ఈ మేరకు మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బాలాజీ ట్రేడర్స్ షాపును ప్రారంభించారు. మండల అభివృద్ధికి దుకాణ సముదాయాలు ఎంతో దోహదపడతాయన్నారు.ఈ కార్యక్రమం లో ప్రోపరేటర్ కనకరాజు,మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,సర్పంచుల ఫోరం అధ్యక్షులు భాను ప్రకాష్ రెడ్డి,రామ్ చందర్ నాయక్,నసీరుద్దీన్,పంజా మహేందర్ కొమ్మట సత్యనారాయణ,చింతల స్వామి,సామల మహేష్,రమేష్,వై వెంకటేశం లింగం గౌడ్, మధుసూదన్ రెడ్డి,రవీందర్ రెడ్డి ఉపసర్పంచ్ సూరా రాములు,బాబునాయక్, సూర్యనాయక్, అందే స్వామి,వినోద్ నాయక్ శ్రీనివాస్,నాయక్, బోయిని చంద్రం,తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ వార్షికోత్సవానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం..



**నిజాంపేట,జనవరి25(సూర్యరేఖ)** మండల పరిధిలోని షౌకత్ పల్లి గ్రామంలో ఫిబ్రవరి 1 జరిగే జగదంబ సేవాలాల్ మహారాజ్ వార్షికోత్సవానికి కార్యక్రమానికి హాజరు కావాలని ఆదివారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు ఆహ్వాన పత్రిక అందించారు.ఈ కార్యక్రమంలోసర్పంచ్ సునీత బాబు,ఉప్ప సర్పంచ్ సూర రాములు లాల్యానాయక్, సూర్యనాయక్, రాజు నాయక్,జైపాల్ నాయక్,నరేష్ నాయక్ నసీరుద్దీన్, చింతల స్వామి పంజామహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# రాఘవేంద్రనగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం కృషి

## కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్



**ఉప్పల్,జనవరి25(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ఆదివారం రాఘవేంద్రనగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులతో సమావేశమయ్యారు. కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు కౌశిక్, అసోసియేషన్ సభ్యుల అభ్యర్థన మేరకు రాఘవేంద్రనగర్ కాలనీలోని కమ్యూనిటీ హాల్ స్థలంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం వారు కాలనీలో గత ఐదు సంవత్సరాల నుంచి జరిగిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించి పెండింగ్లో ఉన్న రెండు సిసి రోడ్లు,కమ్యూనిటీ హాల్ నిర్మాణం వెంటనే పూర్తి చేయాల్సిందిగా కార్పొరేటర్ ని కోరడం జరిగింది.అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ముదిరాజ్ సమావేశంలో మాట్లాడుతూ... కాలనీలో సుమారు 90 శాతం పనులు పూర్తి చేసుకున్నామని ప్రభుత్వం నుండి రాఘవేంద్రనగర్ కాలనీకి 243గజాల ప్రభుత్వ స్థలాన్ని కాలనీ కమ్యూనిటీ హాల్ కొరకు మంజూరు చేయించగలిగామని అది రాఘవేంద్రనగర్ కాలనీకే కాదు కార్పొరేటర్ కే గొప్ప గుర్తింపుతోపాటు పేరు ప్రఖ్యాతలు తెచ్చిందని అన్నారు.అదే స్థలంలో కమ్యూనిటీ హాల్ ని త్వరలో నిర్మిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఆదివారం ఓటర్స్ డే కావడంతో కాలనీలోని18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటర్ లిస్టులో వారి పేరు నమోదు చేసుకోవాలని ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ తమ ఓట్లను వినియోగించుకోవాలని మంచి నాయకున్ని ఎన్నుకుంటేనే కాలనీలో కానీ బస్తీల్లో కానీ పనులు సంపూర్ణంగా చేసుకునే అవకాశం ఉంటుందని వారు సూచించారు.కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మాజీ సలహాదారులు టంకసాల అశోక్, కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు కౌశిక్ సెక్రటరీ ఉదయ్,ఆర్గనైజింగ్ సెక్రటరీ సోమేష్ కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా క్రైస్తవులపై దాడులను ఆపాలి

**మతమార్పిడి అసత్య ఆరోపణలతో జైల్లో ఉన్న క్రైస్తవులను కేంద్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలి..**

**ఎన్ సిఐసి ఫౌండర్ దానియల్ ఆడమ్స్,క్రైస్తవ నాయకులు,పాస్టర్లు,బిషప్,ల డిమాండ్**







**హైదరాబాద్,జనవరి25(సూర్యరేఖ)**హైదరాబాద్ ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఒరిస్సాలో కుష్టు వ్యాధిగ్రస్తులకు సేవచేస్తూ మతోన్మాదుల దాడిలో సజీవ దహనానికి గురైన క్రైస్తవ మిషనరీ పాస్టర్ డాక్టర్ గ్రహం స్టెయిన్స్ అతని ఇద్దరు కుమారులు ఫిలిప్,తిమోతిలో 27వ వర్ధంతి సందర్భంగా ట్యాంక్ బండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎన్.సిఐసి.ఫౌండర్ సిఎం డానియల్ ఆడమ్స్ మాట్లాడుతూ...దేశంలో క్రైస్తవులపై వరుసగా జరుగుచున్న దాడులను తీవ్రంగా ఖండిస్తూ, క్రైస్తవులకు రక్షణ కలిగించాలని అమాయకమైన పాస్టర్లపై పెట్టిన అసత్య కేసులను తక్షణం ఉపసంహరించి,వెంటనే జైల్లో నుండి విడుదల చేయాలని ఎన్.సి.ఐ.సి ఫౌండర్ సిఎ డానియల్ ఆడమ్స్,పలువురు క్రైస్తవ నాయకులు పాస్టర్లు, బిషప్,లతో కలిసి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆస్ట్రేలియా క్రైస్తవ మిషనరీ పేద ఒరిస్సాలోని మనోహర్ పూర్ తాలూకాలో ఒక ఆసుపత్రి నిర్మించి 35 సంవత్సరాల నుండి ఉచితంగా కుష్టు వ్యాధిగ్రస్తులకు సేవలు చేస్తున్నారని 22 జనవరి1999 అర్ధరాత్రి వేళ అతనిని తన ఇద్దరి చిన్నారి కుమారులను వాహనంలో నిద్రిస్తూ ఉండగా ధారసింగ్ నాయకత్వంలో బజరంగ్ ల్ కార్యకర్తలు పెట్రోలు పోసి అతి దారుణంగా సజీవ దహనం చేశారు.భారతదేశ చరిత్రలో ఇది ఒక చీకటి రోజు ఈరోజుకి 27వ సంతాప సభను డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ట్యాంక్ బండ్ ఘనంగా నివాళులు అర్పించారు. అయితే 27ఏళ్ల ముందు ఇదే బజరంగ్ దాల్ కార్యకర్తలు క్రైస్తవులను హింసించినారో,ఇప్పటికీ అవే దాడులు చేస్తున్నారు. తాజాగా జనవరి 14న ఒరిస్సాలో పజార్ గంజ్ పోలీసు స్టేషన్ పరిధిలో ఒక పాస్టర్ బిహారీ నాయక్ పై దాడి చేసి చెప్పుల దండ వేసి బహిరంగ ఊరేగించి, ఒక గుడిలో నిర్బంధించి బలవంతంగా ఆవు మూత్రం తాగించి ,ఆవు పేడ తినిపించి,చిత్రహింసలకు గురిచేసిన విషయాన్ని పలువురు క్రైస్తవ నాయకులు తీవ్రంగా ఖండించారు.అదేవిధగా జూన్ 2024లో తెలుగుదేశం,జనసేన &బిజెపి కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్లో ఏర్పడ్డాక నేటికి 700దాడులు క్రైస్తవులపై జరిగినాయి.ఈ కూటమికి క్రైస్తవులపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే దాడులు ఆపివేసి క్రైస్తవులకు రక్షణ కల్పించాలని అదే విధంగా బిజెపి పాలిత రాష్ట్రాల్లో రాజ్యాంగానికి వ్యతిరేకంగా అమలు చేస్తున్న మతమార్పిడిని నిరోదిక చట్టాలను తక్షణం ఉపసంహరించాలని ఎస్.సి.ఐ.సి. డిమాండ్ చేస్తుందని సి.ఏ.డానియల్ ఆడమ్స- అధ్యక్షులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐడిసిఆర్ పెరికె వరప్రసాద్,ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి చెట్టుపల్లి ఎస్తేర్ రాణి, సీనియర్ క్రైస్తవ నాయకులు ఎబి గిడియాన్ సిఐఎఫ్ హెబ్రోన్ సైమన్, సోలమన్ అగ్నిజ్వాల జవహర్ కెన్నెడీ గ్లోరి ఆనంద జెరుషలేము మత్తయ్య మైఖెల్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన రైతుల భూముల సమస్యలపై బిజెపి నేతల పరిశీలన



**బెల్లంపల్లి,జనవరి25(సూర్యరేఖ)** నెన్నెల,చిత్తపూర్ అడవుల అభివృద్ధి పేరుతో పోడు భూములు సాగు చేస్తున్న గిరిజన రైతుల భూములు కోల్పోయే పరిస్థితి తలెత్తకూడదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,జడ్పీటీసీల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు కొయ్యల ఏమాజి అన్నారు.నెన్నెల మండలం చిత్తపూర్ గ్రామానికి చెందిన 82 గిరిజన కుటుంబాలు ఎదుర్కొంటున్న భూసంబంధిత సమస్యలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కొయ్యల ఏమాజి బిజెపి మండల అధ్యక్షులు శేఖర్,ఉపసర్పంచ్ వెంకటేష్,స్థానిక నాయకులతో కలిసి చిత్తపూర్ గ్రామాన్ని సందర్శించి గిరిజన రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.గత ముప్పై సంవత్సరాలుగా పోడు భూములు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న గిరిజన రైతులపై అటవీశాఖ అధికారులు కేసులు నమోదు చేయడం వల్ల వారు ఆందోళనకు గురవుతున్నారని రైతులు తమ గోడును తెలిపారు.ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధి కోసం పలు పథకాలు అమలు చేస్తున్న నేపథ్యంలో,వారి జీవనాధారమైన భూములపై సమస్యలు తలెత్తడం విచారకరమని కొయ్యల ఏమాజి అన్నారు.గిరిజన రైతులపై నమోదు చేసిన కేసులను ఉపసంహరించి, వారికి న్యాయం చేయాలని కోరారు.బాధితుల తరపున న్యాయపరమైన పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఇటీవల సర్పంచ్గా ఎన్నికైన మల్లయ్య,ఉపసర్పంచ్ వెంకటేష్లను కొయ్యల ఏమాజి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు శేఖర్,జిల్లా నాయకులు గోవర్ధన్,జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్రవణ్ కుమార్,ఎస్సీ మోరచ జిల్లా కార్యదర్శి నర్సింగ్,చిత్తపూర్ ఉపసర్పంచ్ వెంకటేష్, బిజెపి నాయకులు యాదగిరి,శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్,షఫీ,తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరు కొనసాగేలా కాంగ్రెస్ ఉద్యమం..



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి25(సూర్యరేఖ)** మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పుపైన కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు.ఈ పేరు మార్పుపైన హైదరాబాద్ కేంద్రంగా భారీ పోరాటం చేపటేలా కార్యాచరణ ఉంటుందని,ఉద్యమం తెలంగాణలో మొదలవుతుందని ఖైరతాబాద్ (హైదరాబాద్ సెంట్రల్) జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మోత రోహిత్ ముదిరాజ్ తెలిపారు.ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జియాగూడ డివిజన్ అధ్యక్షులు గడ్రె కిషన్,సీనియర్ నాయకులు కూరాకుల కృష్ణ,వినోద్ సింగ్,రఘుపాల్ రెడ్డి,అబ్దుల్ హమీద్,ప్రేమ్ కిషోర్,సయ్యద్ హబీబ్, శ్రీమతి దుర్గా,శ్రీమతి శ్యామల,లక్ష్మణ్,రాకేష్ కుమార్ బృందం పాల్గొన్నారు.ఈ సందర్భంగా గాంధీభవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చేందుకు కేంద్రం కుట్రలు చేస్తోందన్నారు.గ్రామీణ పేదలకు జీవనాధారంగా నిలిచిన ఈ పథకాన్ని నిర్వీర్యం చేయడమంటే.. సామాన్య ప్రజలపై బీజేపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అర్థమవుతుందన్నారు. గతంలో ఉపాధి హామీ చట్టంలో కాంట్రాక్టర్లపై నిషేధం ఉండేదని,కేంద్రం తెచ్చిన కొత్త చట్టంలో కన్వర్జెన్స్ పేరిట కాంట్రాక్టర్లకు ప్రవేశం కల్పించి దోపిడీకి తెరతీశారని ఆగ్రహం వ్యక్తం చేసారు.ప్రధాని మోడీ విదేశాల్లో గాంధీకి మొక్కుతారని,దేశంలో మాంత్రం గాంధీ పేరులేకుండా చేస్తారని విమర్శించారు.బీజేపీ మెడలు వంచి ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరు కొనసాగేలా కాంగ్రెస్ ఉద్యమం ఉంటుందన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం..



**నిజాంపేట,జనవరి25(సూర్యరేఖ)** మండల పరిధిలోని కల్వకుంట గ్రామానికి చెందిన మేకల నర్సవ్వ,అనారోగ్యంతో మరణించడం జరిగింది.విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన సహకారంతో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపిటిసి చింతల స్వామి,రంగ రాజకిషన్,మహేంద్ర రెడ్డిల ఆధ్వర్యంలో 3వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు బొజ్జ భాస్కర్ గౌడ్,ఉపాధ్యక్షుడు రంగశేఖర్,మాజీ ఉపసర్పంచ్ రంగ నర్సింలు,తదితరులు పాల్గొన్నారు.

## చల్మెడ జాతరలో మహా అన్నదానం..



**నిజాంపేట,జనవరి25(సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ తిరుమల స్వామి జాతర బ్రహ్మోత్సవాల సందర్భంగా అన్నదాన వితరణ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం తిరుమలస్వామి జాతర బ్రహ్మోత్సవాలలోమొదటిరోజు స్వామివారిని దర్శించుకున్న భక్తులందరికీ దాతల సహకారంతో అన్నదాన ప్రసాదాన్ని అందిస్తామని తెలిపారు.ఈ అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించిన భక్తులకు స్వామివారి కృప ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలోఅన్నదాన వితరణ కమిటీ సభ్యులు సుధా మల్లేశం,గందె లింగమూర్తి,చేర్విరాల విజయ్ కుమార్,చీకోటి వెంకటేశం,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో దూసుకెళుతున్న భాజపా



**శ్రీరాంపూర్,జనవరి25 (సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేరబెల్లి రఘునాథ్,మంచిర్యాల జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్ గౌడ్ ఆదేశానుసారం ఆదివారం 5వ డివిజన్ లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి కార్పొరేషన్ ఎన్నికలలో గెలిపించాలని కొండ వెంకటేష్ ఆధ్వర్యంలో ఇంటి ఇంటికి ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాజపా 4వ వార్డ్ అభ్యర్థి మిట్టపల్లి మొగిలి,సీనియర్ నాయకులు గరిగల శ్రీను, బీజేవైఎం నాయకులు మారేడుగొండ రనదీప్, బండారి సంపత్,బూత్ అధ్యక్షులు సంగీత,పబ్బ మధు,తదితరులు పాల్గొన్నారు.

# నాయకులు మారిన అభివృద్ధి శూన్యం

**4సంవత్సరాలు గడుస్తున్నా రోడ్డును పట్టించుకోని అధికారులు నాయకులు..**

**మాజీ మండల జడ్పీటిసి పంజా విజయ్ కుమార్**



**నిజాంపేట,జనవరి25(సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో శ్రీతిరుమల స్వామిదేవాలయం బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథసప్తమి తిరుమలస్వామి జాతర బ్రహ్మోత్సవాలకు మాజీ జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్ హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు.అనంతరం ఆలయ నిర్వాహకులు ఆయనను శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఏండ్ల చరిత్ర కలిగి ఉన్న తిరుమల స్వామివారిని దర్శించుకోవడం పూర్వజన్మ సుప్రతమన్నారు.గత రెండేళ్ల నుండి చల్మెడ కమాన్ నుండి గ్రామానికి వెళ్లే రహదారి పూర్తిగా అద్వాన స్థితిలో ఉన్న నాయకులు పట్టించుకకపోవడం దురదృష్టకరమన్నారు.నాయకులు మారుతున్న మండలంలోని అభివృద్ధి జరగకపోవడం ప్రజలు చేసుకున్న పాపమా లేదా నాయకులు చేస్తున్న లోపమా అని ప్రశ్నించారు.ఏది ఏమైనప్పటికీ ఇప్పుడున్న ప్రభుత్వం స్పందించి గుంతలు గుంతలు గా ఉన్న ఈ కంకర రోడ్డును డాంబర్ రోడ్డు వేసి ఇలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.లేనిపక్షంలో బీజేపీ పార్టీ పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు చల్ మేటి నరేందర్,బొమ్మెన మల్లేశం, ఉప సర్పంచ్ గేరిగంటి బాబు,బిజెపి నాయకులు శంకర్ గౌడ్, భానుచందర్,తదితరులు పాల్గొన్నారు.

# మట్టి దొరకక జీవనాధారం కోల్పోతున్న కుమ్మరులు







**మట్టిపాత్రలకు ఆదరణ పెరుగుతున్నా కనుమరుగవుతున్న కుమ్మరి వృత్తి..**

**మేడ్చల్,జనవరి25 (సూర్యరేఖ)** మేడ్చల్ పట్టణంలో కుమ్మరి కులస్తులకు వాళ్ల కులవృత్తి అయినటువంటి కుండలు,దీపాలు గురుగులు మొదలైనవి తయారు చేసుకోవడానికి మట్టి దొరకక కుమ్మరి మహిళలు తీవ్ర ఇబ్బందులు తిప్పలు పడుతున్నారు.మేడ్చల్ కుమ్మరి మహిళలు వారి జీవన సమావేశం ఏర్పాటు చేసుకొని మాట్లాడుతున్న సమయంలో బిజెపి మహిళా నాయకురాలు బచ్చు కృష్ణప్రియ మల్లారెడ్డి కి కనపడ్డారు.కృష్ణప్రియ మీ సమస్య ఏంటి అని అడగగా కుమ్మరి మహిళలు మాట్లాడుతూ. అమ్మ మేము బతకుడే కష్టమైపోయింది.మేడ్చల్ లోని వివిధ చోట్లలో చిన్న చెరువులు గుంటలు అన్ని కూడా కబ్జాలు చేసుకొని గృహ సముదాయాలు నిర్మించడం వల్ల మాకు మట్టి దొరకడం లేదు.తద్వారా కుండలు మట్టితో తయారు చేసే ఇతర సామాగ్రిని మేము తయారు చేసుకొని అమ్ముకొని మా కడుపు నింపుకోలేకపోతున్నాము. మాకు తరతరాలుగా జీవనాధారము ఈ మట్టితో తయారు చేసుకునే రకరకాల వస్తువులే..కానీ ఇప్పుడు మాకు అది కరువైపోయింది.ఎక్కడెక్కడ నుంచో వచ్చి జీవనం కొనసాగిస్తూ పువ్వులని పండ్లని అమ్ముకుంటున్న వాళ్ళు ఎందరో బతుకుతున్నారు కానీ మాకు వచ్చిన ఒకే ఒక పని ఈ కుమ్మరి పని,దీని వైపు మాత్రం ఎవరూ కూడా తిరిగి చూసి మాకంటూ రోడ్ల మీద కొంచెం చోటు కూడా ఇవ్వడం లేదని వాపోయారు. మరి మేము బతికేది ఎలా మట్టి దొరకకపోతే మాకు వచ్చిన పని మేము చేసుకొనేది ఎలా...అందరూ ఓట్ల కోసం వస్తున్నారు..వెళ్తున్నారు..కానీ మమ్మల్ని పట్టించుకున్న నాధుడే లేడు అంటూ మొరపెట్టుకుంటున్నారు.కింది బస్తీలో నీటి కొరత కూడా తోడైంది మా జీవితాలు నరకంగా మారుతున్నాయని,మా సమస్యలు అందరూ తెలుసుకోవాలని,వాళ్లకు సహాయం చేయాలని తన వంతు ప్రయత్నం ఎంతో చేస్తానని కృష్ణప్రియ మల్లారెడ్డి వారికి హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.మేడ్చల్ పట్టణంలో లైబ్రరీ దగ్గర ఉన్నటువంటి తుమ్మచెరువు దగ్గర నుంచి గతంలో మట్టి సేకరించే వాళ్లమని చెరువులో నీరు ఉండడం వల్ల మట్టి దొరకడం లేదని,25 సంవత్సరాల క్రితం ఆ నీరు ఉపయోగపడేవి కానీ ఇప్పుడు కాలనీలో ఏర్పడ్డ తర్వాత ఎవరు కూడా ఆ చెరువు వైపు చూడడం లేదు,వాటిని ఎవరు ఉపయోగించుకోవడం కూడా లేదు.ఆ నీటిని తొలగిస్తే దాని కింద ఉన్నటువంటి ఆ మట్టి మాకు ఎంతో ఉపయోగకరమైనది ఆ నీళ్ళని తొలగించాలని అందరం కోరుతున్నామన్నారు. మేము తయారు చేసిన కుండలు తదితర సామాన్లను అమ్మకుండా రోడ్లమీద కొంచెం చోటు కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బిజెపి నాయకురాలు బచ్చు కృష్ణప్రియ మాట్లాడుతూ. తన వంతు ప్రయత్నంగా నాకు తోచిన సహాయం చేస్తానని వారికి హామీ ఇవ్వడం జరిగింది.

**-మట్టిపాత్రలకు ఆదరణ పెరుగుతున్నా కనుమరుగవుతున్న కుమ్మరి వృత్తి..**

చెమట చుక్కలను చిందించి మట్టి పాత్రలను తయారు చేస్తున్నారు కుమ్మరులు..కులవృత్తినే నమ్ముకొని,వివిధ రూపాల్లో ఆకట్టుకునే విధంగా పాత్రలు తీర్చిదిద్దుతూ ఉపాధి పొందుతున్నారు. మట్టి పాత్రలకు ఆదరణ పెరుగుతున్నా కుమ్మరి కులస్థుల వృత్తి కనుమరుగు అవుతుంది.ప్రపంచ వ్యాప్తంగా కరోనా వ్యాధి ఎంతటి భీబత్సం సృష్టించింది అనేది అందరికీ తెలిసిన విషయమే. కరోనా ఉదంతం ప్రతి ఒక్కరికీ ఆరోగ్యంపై జాగ్రత్తలు నేర్పించింది.మట్టి పాత్రలను వాడుకోవడం,మట్టి కుండలో నీరు త్రాగడం వంటివి చేస్తున్నారు.ఈ మట్టి పరికరాలు మన రాష్ట్రంలో తయారీ దారులు తక్కువ అవడంతో ఇతర రాష్ట్రాల వారు తయారు చేసినవి ఎక్కువగా ఉపయోగంలోకి వస్తున్నాయి. రానున్న రోజుల్లో మట్టి పాత్రలకు డిమాండ్ పెరిగే అవకాశం ఉన్నా తయారు దారులు లేకపోవడం, కుమ్మరి కులస్థులు వృత్తిని వదిలేయడం వెనక ఉన్న కారణాలు ఎండాకాలం స్థానిక చెరువుల నుంచి మేలురకమైన మట్టిని కుమ్మరులు సేకరిస్తుంటారు. ఇలా సేకరించిన మట్టిలో రాళ్లు చెత్త లేకుండా చేసి ప్రత్యేకంగా జల్లెడ పట్టి ఒకచోట నిల్వచేసి ఉంచుతారు.కుండల తయారీకి ఒకరోజు ముందుగా మట్టిని నానబెట్టి కుండలను కాల్చిన సమయంలో మిగిలిన బూడిద మట్టిని మరుసటి రోజు అందులో తొక్కుతారు. మిశ్రమాన్ని ముద్దలుగా తయారు చేస్తారు.ఇలా తయారు చేసిన మట్టిని కుమ్మరి సారె మీద ఉంచి కుండలను తయారు చేస్తుంటారు.ఇలా తయారు చేసిన కుండలను వారం రోజుల పాటు ఆరబెట్టి,బట్టిలో కాలబెట్టిన తర్వాత అమ్మకం చేస్తుంటారు.ఇలా కుండా తయారు చేసి అమ్మకానికి వచ్చే వరకు సుమారు 10 రోజుల సమయం పడుతుంది.కుమ్మర వృత్తి మున్ముందు కనుమరుగయ్యే అవకాశాలు ఉన్నాయని కుమ్మర కులస్థులు అంటున్నారు.కుల వృత్తినే నమ్ముకుని కుండలు తయారు చేసి జీవనం సాగిస్తున్నా కానీ నేటి యువత కుల వృత్తిపై ఎక్కువగా ఆసక్తి చూపడం లేదు.చూపించినా వారికి నేర్పించే వారు లేరు.దీంతో ఒకప్పుడు 20మంది కుండల తయారు దారులు ఉండగా ప్రస్తుతానికి కేవలం నలుగురు మాత్రమే ఉన్నారు.ప్రభుత్వం కుమ్మర కుల వృత్తిని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుని అధునాతన పరిజ్ఞానం కలిగిన కుండల తయారీ శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి నేటి యువతకు ఉపాధి ఇచ్చే విధంగా కృషి చెయ్యాలని అంటున్నారు.

## రామాయంపేటలో రథసప్తమి సూర్య నమస్కారాల కార్యక్రమం..




**రామాయంపేట,జనవరి25(సూర్యరేఖ)** రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని రామాయంపేట పట్టణంలోని స్థానిక కళాశాల మైదానంలో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో సూర్య నమస్కారాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆయుష్ శాఖ యోగ శిక్షకులు మద్దెల భరత్ నేతృత్వం వహించారు.ఈ సందర్భంగా మద్దెల భరత్ మాట్లాడుతూ... సూర్యుడు దక్షిణాయనం నుంచి ఉత్తరాయణం వైపుకు ప్రయాణం ప్రారంభించే పవిత్ర దినమే రథసప్తమి అని తెలిపారు. దక్షిణాయనంలో మందగతిలో ప్రయాణించే భాస్కరుడు ఉత్తరాయణ ఆరంభంతో క్రమంగా తీక్షణమైన కిరణాలతో లోకాన్ని ప్రకాశింపజేస్తాడని వివరించారు.ఇలాంటి పవిత్ర రోజున సూర్య నమస్కారాలు చేయడం ద్వారా శారీరక ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా ఆధ్యాత్మిక శక్తి కూడా చేకూరుతుందని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరూ రోజూ సూర్య నమస్కారాలను తమ దినచర్యలో భాగంగా చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు రామిరెడ్డి, పుట్టి శ్రీనివాస్,మధునాల స్వామి,నవీన్, రవి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కన్నెపల్లిలో రూ.1.50 కోట్లతో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం..





**బెల్లంపల్లి,జనవరి25(సూర్యరేఖ)** బెల్లంపల్లి నియోజకవర్గం కన్నెపల్లి మండలంలో రూ.1 కోటి 50 లక్షలతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఇకపై చిన్నచిన్న వ్యాధుల చికిత్స కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా,స్థానికంగానే మెరుగైన వైద్యం అందుబాటులోకి వస్తుందని అన్నారు.ఆరోగ్యమే అసలైన సంపద అని పేర్కొంటూ,ప్రజల ఆరోగ్య భద్రత కోసం అవసరమైన మౌలిక సదుపాయాలన్నీ ప్రభుత్వం కల్పిస్తుందని చెప్పారు.వైద్య సిబ్బంది ప్రజలకు నిబద్ధతతో సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మనోజ్, ఏసీపీ రవికుమార్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, మాజీ ఎంపీపీ మాదారపు సృజన నర్సింగరావు, ఎమ్మార్వో ఎంపీడీవో ఆయా గ్రామాల సర్పంచులు, సంబంధిత అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి అభివృద్ధి, మున్సిపల్ ఎన్నికలే లక్ష్యం..

**ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**కామారెడ్డి,జనవరి25(సూర్యరేఖ)** నిజామాబాద్ జిల్లా పర్యటనకు వెళుతున్న రాష్ట్ర భారీ నీటిపారుదలశాఖ మంత్రి నలమాడ ఉత్తమ్ కుమార్ రెడ్డి మార్గమధ్యలో కామారెడ్డి పట్టణం సిరిసిల్ల రోడ్డులోని దేశాయ్ బీడీ కంపెనీ గెస్ట్ హౌస్‌లో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ అలీతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ భేటీలో జిల్లా అభివృద్ధి,రాబోయే రాజకీయ పరిణామాలపై సుదీర్ఘంగా చర్చించారు.

**సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి..**

కామారెడ్డి జిల్లా రైతాంగానికి వరప్రదాయిని అయిన ప్రాణహిత-చేవెళ్ల సాగునీటి ప్రాజెక్టు పనుల పురోగతిపై ఈ సందర్భంగా చర్చ జరిగింది. జిల్లాలో సాగునీటి రంగాన్ని బలోపేతం చేసేందుకు చేపట్టాల్సిన ఇతర అభివృద్ధి పనుల గురించి షబ్బీర్ అలీ మంత్రికి వివరించారు. పెండింగ్‌లో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు.

**-మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జైత్రయాత్ర..**

రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ సమావేశం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పని చేయాలని నేతలు నిర్ణయించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడం ద్వారా మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించాలని చర్చించారు.పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ,క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ముందుకు సాగాలని నిర్ణయించారు.ఈ సమావేశంలో పలువురు కాంగ్రెస్ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## దోమల నివారణకై చర్యలు..



**ఖమ్మం,జనవరి25(సూర్యరేఖ)** కల్లూరు మండల పరిధి లింగాల గ్రామపంచాయతీ సర్పంచ్ వేము కృష్ణ ఆధ్వర్యంలో గ్రామంలో దోమల నివారణకై చర్యలు చేపట్టారు.ఆదివారం పంచాయతీ పరిధిలో అన్ని రోడ్లలో పంచాయతీ సిబ్బందితో దోమల మందు పిచికారి చేయించారు. గ్రామంలో డ్రైనేజీలు శుభ్రపరిచి,మురుగునీరు నిల్వ లేకుండా పంచాయతీ సిబ్బందితో డ్రైనేజీలు శుభ్రం చేయించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ఇండ్లలో పాడుబడ్డ కూలర్లు,ప్లాస్టిక్ డబ్బాలు,గాజు సీసాలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని,గ్రామ ప్రజలను సర్పంచ్ కోరారు. ఇప్పటికే గ్రామంలో మూడు సార్లు దోమల మందు పిచికారి చేయించినట్లు తెలిపారు. పరిసరాలు శుభ్రపరుచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,పంచాయతీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణం కమనీయం







**జన సంద్రమైన భక్తులు..**
**ఘనంగా బండ్ల ఊరేగింపు..**
**స్వామివారికి పట్టు వస్త్రాల సమర్పణ..**
**మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు**
**జాతరను సందర్శించిన తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్**

**నిజాంపేట,జనవరి25(సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో శ్రీతిరుమలస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం మాఘ మాసంలో వచ్చే రథసప్తమి శ్రీతిరుమల స్వామి జాతర బ్రహ్మోత్సవాలకు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు హాజరయ్యారు. ఆలయ పాలకవర్గం పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.లోక కళ్యాణర్థం శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పట్టు వస్త్రాలను సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...చల్మెడలో ప్రసిద్ధిగాంచిన తిరుమలస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. తిరుమల స్వామి ఆలయ అభివృద్ధికి పాటుపడతామని తెలిపారు. అదేవిధంగా అభివృద్ధి సేవా కార్యక్రమాలలో మెదక్ నియోజకవర్గం ముందుండేలా మీఅందరి కోసం మీకుటుంబంలో ఒక అన్నలా తమ్ముడిలా ఉంటూ ప్రజలకు పనిచేసే పెడతామని ప్రజలకు హామీ ఇచ్చారు.తిరుమల స్వామివారి కృపతో మండల ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని స్వామి వారిని వేడుకున్నామన్నారు. అనంతరం జాతరలో ఏర్పాటుచేసిన జానపద కళాకారుల ప్రదర్శనను తిలకించి మండల ప్రజలందరికీ రథసప్తమి శుభాకాంక్షలు తెలిపారు.సాయంకాల సమయంలో బండ్ల ఊరేగింపు కార్యక్రమం స్వామివారి కళ్యాణం ఘనంగా జరుపుకున్నారు.

**-వాహనాల రాకపోకలకు ప్రత్యేక ఏర్పాట్లు..**
**తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్**

చల్మెడ గ్రామంలో జరిగే బ్రహ్మోత్సవాలకు పోలీస్ శాఖ వారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు.ఏర్పాట్లకు తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ ఎస్ఐరాజేష్ పర్యవేక్షించారు.జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. బండ తిరుమలేశుని జాతర బ్రహ్మోత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకోవడం జరిగిందని ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ ప్రతిష్ట భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయనిర్వహణ అధికారి రవికుమార్,ఆలయ కమిటీ చైర్మన్ అక్క పల్లి రామిరెడ్డి,గ్రామ సర్పంచ్ బొమ్మన మల్లేశం ఉప సర్పంచ్ ఆకుల మహేందర్,డైరెక్టర్లు బాజా రమేష్, ఎల్లా గౌడ్,రాజిరెడ్డి,కాకి రాజయ్య తాజామాజీ ఎంపీపీ సిద్ధిరాములు సీనియర్ నాయకులు ముత్యంరెడ్డి, సుప్రభాతరావు మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,మాజీ పట్టణ అధ్యక్షుడు నసీరుద్దీన్,పంజా మహేందర్ లింగంగౌడ్ సత్యనారాయణరెడ్డి,మధుసూదన్ రెడ్డి సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు భానుప్రకాష్ రెడ్డి రామచందర్ నాయక్,మాజీ సర్పంచ్ సత్యనారాయణ చింతల స్వామి,రంగరాజ కిషన్ వినోద్ నాయక్,శ్రీనివాస్ నాయక్,లక్ష్మణ్ గౌడ్ ఉపసర్పంచ్ సురారాములు, సా మల మహేష్ వై.వెంకటేశం,అబ్బారెడ్డి,అందే స్వామి లక్ష్మాగౌడ్ మెట్టు వెంకట్,బోయిని చంద్రం వల్లపుస్వామి జానపద కళాకారుల బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ ముందు ఓడని తల్లి

**మరణం ముందు కన్నీళ్లకు కరిగిన నాయకుడు.!**
**బాధిత కుటుంబానికి పుట్టి సందీప్ మానవీయ అండ..**



**రామాయంపేట,జనవరి25(సూర్యరేఖ)** పదేళ్ల పాటు క్యాన్సర్ అనే ప్రాణాంతక వ్యాధితో పోరాడి చివరకు మృత్యువు ఎదుట ఓడిపోయిన ఓ పేద మంగలి మహిళ మరణం రామాయంపేట పట్టణాన్ని విషాదంలో ముంచెత్తింది.శ్రీరామ్ మనమ్మ మరణ వార్త విన్న క్షణమే ప్రముఖ సంఘ సేవకుడు, కాంగ్రెస్ కార్యకర్త పుట్టి సందీప్ తీవ్రంగా కలత చెందారు.రోజూ జీవన పోరాటంలో కుటుంబాన్ని నడిపించిన ఆతల్లి ఇక లేరనే వాస్తవం ఆయన మనసును కదిలించింది.మాటలతో కాదుడ చేతలతోనే సానుభూతి తెలిపిన పుట్టి సందీప్ బాధిత కుటుంబాన్ని స్వయంగా పరామర్శించి రూ.5వేల నగదు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..."ఈ కుటుంబ బాధ ఇక్కడితో ముగియదు రాబోయే రోజుల్లో కూడా వారి వెంటే నేను ఉంటాను"అని భరోసా ఇచ్చారు.రాజకీయాలకు అతీతంగా, మానవీయతే మార్గంగా ముందుకెళ్లే నాయకత్వానికి ఇది సజీవ ఉదాహరణగా నిలిచింది.ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం కేవలం మాటలకే పరిమితం కాకుండా,నేలమీద నడిచే సేవగా పుట్టి సందీప్ మరోసారి నిరూపించారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు,యువకులు పాల్గొని ఆయన సేవాభావాన్ని కొనియాడగా"ఇలాంటి నాయకులే ప్రజలకు నిజమైన బలం"అంటూ స్పందించారు.కన్నీళ్ల మధ్య ధైర్యం బాధలో భరోసా రామాయంపేటకు పుట్టి సందీప్.!

# రామయంపేటలో చిత్తారమ్మ జాతర శోభాయమానం







**అంగరంగ వైభవంగా 14వ వార్షికోత్సవం..**
**అమ్మవారి కళ్యాణంతో పరవశించిన భక్తజనం..**

**రామాయంపేట,జనవరి25(సూర్యరేఖ)** రామయంపేట మున్సిపల్ పట్టణంలో శ్రీచిత్తారమ్మ దేవాలయ 14వ వార్షికోత్సవ వేడుకలు భక్తి శ్రద్ధలతో, అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. వార్షికోత్సవంలో భాగంగా ఆదివారం నిర్వహించిన అమ్మవారి కళ్యాణ మహోత్సవం భక్తుల హృదయాలను ద్రవింపజేసింది. మంత్రోచ్చారణలు, వేదపండితుల ఆశీర్వచనాల మధ్య కళ్యాణం ఘనంగా సాగి,ఆలయ ప్రాంగణం భక్తి మయంగా మారింది.ఈ పుణ్యకార్యక్రమానికి మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి,టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంటారెడ్డి తిరుపతిరెడ్డిలు హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.వారు అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించి,ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులను చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..."చిత్తారమ్మ దేవి కృపా కటాక్షాలతో ఈ ప్రాంత ప్రజలతో పాటు పరిసర గ్రామాల ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వెలసాలని అమ్మవారిని ప్రార్థించాము.గ్రామాల్లో దేవాలయాల నిర్మాణం ప్రతి సంవత్సరం ఉత్సవాల నిర్వహణ వల్ల భక్తి భావన మరింత పెరుగుతుంది.భక్తి భావన ప్రతి ఒక్కరికీ అవసరం"అని తెలిపారు.అలాగే,రైతులను చల్లగా చూసి పంటలు సమృద్ధిగా పండేలా,రాష్ట్ర ప్రజలందరినీ చిత్తారమ్మ దేవి దయతో కాపాడాలని వారు కోరుకున్నారు. అమ్మవారి నామస్మరణతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక కాంతులతో వెలిగిపోయాయి.ఈ కార్యక్రమంలో



మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి పుట్టి యాదగిరి,అస్నోద్దీన్,మద్దెల రమేష్,చింతల రాములు,సగర సంఘ యూత్ సభ్యులు,పలువురు ప్రజాప్రతినిధులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.చిత్తారమ్మ తల్లి జాతరతో రామయంపేట పట్టణం భక్తి తరంగాల్లో మునిగిపోయి,పండుగ వాతావరణాన్ని తలపించింది

## శ్రీచిత్తారమ్మ జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు



**రామయంపేట,జనవరి25(సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలో కొనసాగుతున్న శ్రీచిత్తారమ్మ జాతరలో ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ఆదివారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ పూజారులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే శ్రీచిత్తరమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే రోహిత్ రావుకు శాలువా కప్పి తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... చిత్తరమ్మ దయతో ప్రజలందరూ బాగుండాలని, అమ్మవారిని మొక్కుకున్నట్లు ఎమ్మెల్యే రోహిత్ రావ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు,రామయంపేట పట్టణ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బలమైన అభ్యర్థులను రంగంలోకి దించనున్న కాంగ్రెస్ పార్టీ



**కామారెడ్డి,జనవరి25 (సూర్యరేఖ)**కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో బలమైన అభ్యర్థులను రంగంలోకి దింపేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమవుతున్నట్టు సమాచారం.ప్రతి వార్డులో సర్వే నిర్వహించి ప్రజలలో ఆదరణ బలమైన వ్యక్తిని వార్డులో దించేందుకు సిద్ధమవుతుంది.కామారెడ్డి మున్సిపల్ పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ప్రతిరోజు నాయకులతో మాట్లాడి వార్డులలో ఏ సమస్యల ఉన్నాయో తెలుసుకొని వాటిని పరిష్కరించే దిశగా ముందుకు వెళుతున్నారు.ఎట్టి పరిస్థితుల్లో కామారెడ్డి మున్సిపల్ ను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తున్నారు.మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జిలుగా టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి మంత్రి ఉత్తంకుమార్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కామారెడ్డిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు.కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని షబ్బీర్ అలీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తున్నారు ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు సన్నబియ్యం,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని షబ్బీర్ అలీ కార్యకర్తలకు తెలిపారు.గత వారం రోజులుగా కామారెడ్డి పట్టణంలో వివిధ వార్డుల్లో షబ్బీర్ అలీ రెండు కోట్ల 50 లక్షలతో బీటీ రోడ్లు సిసి రోడ్లు కల్వర్టుల నిర్మాణంతో పాటు అమృత్ పథకం కింద ఆగు నీటి పైప్లైన్ల విస్తరణ పనులకు ఆయన శంకుస్థాపన చేసి ప్రారంభించారు. కామారెడ్డి మున్సిపాలిటీలో ఒక్క వార్డు నుండి 5 నుంచి 6 మంది ఆశావాహులు దరఖాస్తు చేసుకున్నారు అభ్యర్థులపై సర్వే నిర్వహించి టికెట్లు ఇస్తామని అధిష్టానం ప్రకటించింది.దీంతో మున్సిపల్ ఎన్నికల్లో బలమైన అభ్యర్థులను రంగంలోకి దింపాలని కాంగ్రెస్ పార్టీ సిద్ధమవుతుంది.

## ఆర్ఎంపి,పిఎంపి కార్యాలయంలో దొంగతనం..



**మందమర్రి,జనవరి25 (సూర్యరేఖ)** పట్టణ ప్రజలకు ప్రాథమిక సేవలు అందించే రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషనర్ (ఆర్ఎంపి),ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్ (పిఎంపి) అసోసియేషన్ కార్యాలయంలో చోరీ ఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది.ఈ సందర్భంగా ఆర్ఎంపి పిఎంపి అసోసియేషన్ అధ్యక్షులు కట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ. గుర్తు తెలియని వ్యక్తులు కార్యాలయం తలుపులు పగలగొట్టి విలువైన సామగ్రి దొంగిలించారని తెలిపారు. పట్టణంలోని ఆర్ఎంపి,పిఎంపిలు పట్టణ ప్రజలకు ఎంతగానో సహాయ సహకారాలు అందిస్తూ అందుబాటులో ఉండి ప్రాథమిక వైద్య సేవలను అందిస్తున్నారని,ప్రజలకు సేవలందిస్తున్న అలాంటి కార్యాలయంలో చోరీ జరగడం బాధాకరమని అన్నారు.కాగా ఈ ఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామని,పోలీసులు న్యాయం చేయాలని కోరారు.

# వైద్యులు సమయపాలన పాటించాలి







## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.

**రామాయంపేట,జనవరి25(సూర్యరేఖ)** రామాయంపేట మండల కేంద్రంలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ( సిహెచ్ సీ)లోని రక్త పరీక్షల గది మందులు అందజేసే గది,ఇన్ పేషెంట్ వార్డ్,బెడ్స్ టాయిలెట్స్, వాక్సినేషన్ ను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ. వైద్యులు,సిబ్బంది సమయపాలన పాటించాలని మందులన్నీ అందుబాటులో ఉండాలన్నారు. రోగులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని,వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి వాటర్ ప్లాంట్ ఏర్పాటు

**వార్డు ప్రజలకు తాగినీటి సమస్య లేకుండా చేయడమే లక్ష్యం..**
**పదో వార్డులో ఉచిత వాటర్ ప్లాంట్ ప్రారంభం..**

**రామయంపేట,జనవరి25(సూర్యరేఖ)** వార్డులో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని పట్టణంలోని పదవ వార్డులో తాగునీటి సమస్య పరిష్కారం కోసం పట్టణానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు దోమకొండ వెంకటేష్ సగర తాగునీటి కేంద్రాన్ని ఆదివారం ప్రారంభించడం జరిగింది.ఈ ప్లాంటును కీర్తిశేషులు దోమకొండ లక్ష్మి- చిన్న ఐలయ్య సగర (మాజీ ఉపసర్పంచ్)జ్ఞాపకార్థం ఈ ప్లాంటు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. గతంలో కూడా తన సొంత డబ్బులు ఖర్చు చేసి ఆ వార్డులో ఉచితంగా టాంకర్ ద్వారా తాగునీటిని సరఫరా చేయడం జరిగిందని ఆయన తెలిపారు. వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో గతంలో మాదిరిగా వార్డు ప్రజలు తాగునీటి సమస్య రాకుండా చూడాలని ఈ ఉచిత వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఇందులో భాగంగా సుమారు 200 కుటుంబాలకు సంబంధించి కార్డులను ఉచితంగా అందజేశారు.కార్డులు



ఉపయోగించుకొని ఎల్లప్పుడూ తాగునీటిని వినియోగం చేసుకునే విధంగా ప్లాంటును ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు కుటుంబ సభ్యులతోపాటు సగర సంగం నాయకులు ఎంతో సహాయపడ్డారని వారి సహకారంతో ఒకే వార్డులో కాకుండా భవిష్యత్తులో తాగునీటి సమస్య ఉన్న ప్రాంతాల్లో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తానని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సగర సంగం కుల అధ్యక్షులు మర్కు పద్మ- అజేష్ సగర,మర్కు భూపాల్ సగర,కుల పెద్దలు మర్కు



దత్తు సగర,మర్కు గంగరాములు సగర దోమకొండ యాదగిరి, దోమకొండ రాములు సగర,వినయ్ సగర, రామారపు పోచయ్యసగర మర్కునగేష్ సగర,వార్డు ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## రాయికల్ పట్టణంలో ఓటర్ దినోత్సవం...



**రాయికల్,జనవరి25(సూర్యరేఖ)** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో జాతీయ ఓటర్ దినోత్సవం మండల తాసిల్దార్ నాగార్జున ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తాహసిల్దార్ నాగార్జున మాట్లాడుతూ... ఓటు అనేది భారత రాజ్యాంగంలో ఒక హక్కు లాంటిదని,దానిని నిరుపయోగంగా ఉంచరాదని, మన హక్కు కాబట్టి దానిని అవుణత్యశీ గురించి చెప్పారు.ఈ కార్యక్రమం లో మండల తాహసిల్దార్, ఆర్ఐలు దాసరి పద్మయ్య,బద్ది దేవదాసులు సిబ్బంది జిపిఓలు రాయికల్ ఉపాధ్యాయులు పోన్నశీ రమేష్, విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు.

# దిగ్విజయంగా ముగిసిన తపాలా క్లాస్ 3 ఉద్యోగుల రాష్ట్ర కౌన్సిల్ మహాసభలు

**మందమర్రి,జనవరి25(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర తపాలా(పోస్టల్)క్లాస్ 3 ఉద్యోగుల రాష్ట్ర కౌన్సిల్ మహాసభలు ఆదివారం దిగ్విజయంగా ముగిశాయి.పట్టణంలోని ఎన్ ఫాంహౌస్ లో గత రెండు రోజులుగా అట్టహాసంగా నిర్వహించిన పోస్టల్ క్లాస్-03 ఉద్యోగుల తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సభలకు ఎన్ ఎఫ్ బి సంఘంలోని రాష్ట్ర కార్యవర్గం, బ్రాంచ్,డివిజన్ స్థాయి కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు.ఈ సందర్భంగా అఖిల భారత తపాలా క్లాస్ 3 ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహేందర్ మాట్లాడుతూ..ఎనిమిదవ వేతన సంఘంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల విషయంలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నిరంకుష ధోరణిని తీవ్రంగా వ్యతిరేకించారు. న్యూపెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునర్దించాలని డిమాండ్ చేశారు.అదే విధంగా తపాలా వ్యవస్థలోని గ్రామీణ డాక్ సేవకులను పర్మినెంట్ చేసి వారిని ఎనిమిదో వేతన



సంఘంలోకి తీసుకోవాలని కోరారు. దేశవ్యాప్తంగా మూసివేస్తున్న పోస్ట్ ఆఫీసులను ప్రజల సౌకర్యార్థం యధావిదిగా నడిపించాలని ఈ మహాసభల్లో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.ఈ కార్యక్రమానికి అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం క్లాస్ త్రీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రావణ్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి,మంచిర్యాల జిల్లా అధ్యక్షులు వెంకట స్వామి కార్యదర్శి శ్రేణిస్వామి,అఖిలభారత తపాలా ఉద్యోగుల సంఘం పోస్ట్ మెన్,ఎంటిఎస్ అసిస్టెంట్ సర్కిల్ సెక్రటరీ తాజుద్దీన్,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఉద్యోగులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా రథసప్తమి వేడుకలు

**అత్తాపూర్ సూర్యభగవానుని ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న పట్లోళ్ల కార్తీక్ రెడ్డి**

**రాజేంద్రనగర్,జనవరి25(సూర్యరేఖ)**ఆ సూర్య భగవానుడి కరుణ,కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి అన్నారు.సూర్య భగవానున్ని పూర్వీకుల నుంచి నేటి వరకు కొలుస్తున్నారని గుర్తు చేశారు.రథసప్తమి వేడుకలను అత్తాపూర్ సర్కిల్లో ఘనంగా నిర్వహించారు.అందులో భాగంగా అత్తాపూర్ లోని శ్రీసూర్య భగవాన్ ఆలయంలో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.ప్రత్యేకంగా పూజలు నిర్వహించి స్వామికి మొక్కులు



చెల్లించుకున్నారు.ఈ మేరకు సూర్య భగవాన్‌కు ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించడంతో భక్తులు సైతం పెద్ద సంఖ్యలో తరలివచ్చి వారి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ...సూర్య భగవానుని కరుణ ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలకు రథసప్తమి వేడుకల శుభాకాంక్షలు తెలిపారు.ఆయనతో పాటు రాజేంద్రనగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డి,కోలన్ సుభాష్ రెడ్డి,వనం శ్రీరామ్ రెడ్డి, నోముల



రాముయాదవ్,ఎడ్లకాడి సూర్యం,జీవన్ దాస్, మధుసూదన్ రెడ్డి,స్థానిక నాయకులు,పార్టీ కార్యకర్తలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వాసవి మాత ఆలయ సాధనకు సంఘటితం కావాలి..

**ఏవీఓపీఏ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీధర్**



**మణికొండ,జనవరి25(సూర్యరేఖ)** వాసవి మాత ఆలయ సాధనకు సంఘటితం కావాలని ఏవీఓపీఏ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొడ్డు శ్రీధర్ పిలుపునిచ్చారు.ఈ మేరకు అందరూ సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ మేరకు ఆర్య వైశ్య సంఘాలు ఏకం కావాలని సూచించారు.మణికొండలో ఉన్న అన్ని ఆర్యవైశ్య సంఘాలు ఏవీఓపీఏ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొడ్డు శ్రీధర్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు వాసవి మాత ఆలయం నిర్మాణం కోసం చేసిన అన్ని రకాల ప్రయత్నాలను చర్చించి భవిషత్ కార్యాచరణ ప్రకటించారు.ఈ రోజు జరిగిన తీర్మానాల ప్రకారం వచ్చే వారంలో సంఘటితంగా వెళ్లి గండిపేట మండల తహశీల్దార్,ఆర్డీవో,జిల్లా కలెక్టర్ లను కలిసి గుడి నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించాలని కోరనున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో నూతనంగా గండిపేట మండల ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షులుగా ప్రభాకర్ ఎన్నుకోబడటంతో ఆయనను అభినందించారు.ఈ కార్యక్రమం లో ఏవీఓపీఏ రాష్ట్ర కార్యదర్శి కాచం నాగరాజు,రంగారెడ్డి జిల్లా కార్యదర్శి సాయిరాం,గండిపేట మండల ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షులు ప్రభాకర్,ఏవీఓపీఏ పుప్పాలగూడ శాఖ అధ్యక్షులు ధరమ్ వేణుమాధవ్, మణికొండ మహిళా విభాగం కార్యదర్శి మహాలక్ష్మి కోశాధికారి దేవి ప్రియా ప్రణీత్,శ్రవణ్,సమతా,గాయత్రీ తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జునస్వామి కల్యాణ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్



**శంషాబాద్,జనవరి25(సూర్యరేఖ)** మల్లికార్జున స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ ఆకాంక్షించారు.శంషాబాద్ మండలం హామీదులానగర్ గ్రామంలోని మల్లన్న స్వామి ఆలయంలో మల్లికార్జునస్వామి కల్యాణోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ. గ్రామీణ ప్రాంతంలో జరిగే జాతరలు,సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీ కలని అన్నారు.దేవాలయాల అభివృద్ధికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు.స్వామి వారి కల్యాణ వేడుకల్లో పాల్గొనడం తనకెంతో సంతోషాన్ని ఇస్తుందని అన్నారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు స్థానిక ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.

## స్పీడ్ పెంచిన జనసేన..

**కామారెడ్డి,జనవరి25(సూర్యరేఖ)** కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు జనసేన పార్టీ ప్రణాళికలు సిద్ధం చేసుకుంది. ఇందులో భాగంగానే ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయాన్ని జనసేన పార్టీ నాయకులు ప్రారంభించారు.



అనంతరం పలు వార్డులలో తిరిగి వార్డు సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కామారెడ్డి మున్సిపల్ లో 49వార్డులలో ఇప్పటివరకు 16మంది అభ్యర్థులు వివిధ వార్డులలో పోటీ చేసేందుకు దరఖాస్తులు చేసుకున్నారు.పార్టీ కేంద్ర కార్యాలయం నుండి రెండు రోజుల క్రితం సర్వే టీం వచ్చి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులపై సర్వే నిర్వహించినట్లు సమాచారం.సర్వే ప్రకారం బిఫామ్ ఇస్తామని పార్టీ అధిష్టానం ప్రకటించింది.దీంతో మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఆయా వార్డులో ఇంటింటా తిరుగుతూ సమస్యలు తేల్చుకుంటున్నారు.గత ప్రభుత్వాలు చేసిన తప్పిదాలు ప్రజలకు వివరిస్తూ మేము గెలిస్తే చేసే అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నారు .కామారెడ్డి మున్సిపాలిటీలో అన్ని పార్టీల కంటే జనసేన పార్టీ ప్రచారం నిర్వహించడంతో ఆయా పార్టీల నాయకులు డైలమాలో పడ్డారు.దీనికి తోడు జనసేన అధినేత ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిజామాబాద్ బోధన్ పై ప్రత్యేక దృష్టి పెట్టారని సమాచారం.మున్సిపల్ ఎన్నికల్లో ప్రచారానికి కూడా వస్తున్నట్లు సమాచారం.దీంతో జనసేన పార్టీ దూకుడు పెంచింది.నిజామాబాద్ నగరంలో మెజార్టీ స్థానాలు గెలుపే లక్ష్యంగా బలమైన అభ్యర్థులను నిజామాబాద్ నగరంలో బరిలోకి దించుతున్నట్లు సమాచారం. నిజామాబాద్ జిల్లా జనసేన పార్టీ నాయకులు గుండా సంతోష్ నేత ఆధ్వర్యంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మున్సిపల్ ఎన్నికల కోఆర్డినేటర్ మచ్చ సుధాకర్ నేతృత్వంలో జనసేన పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రతిరోజు ఆయన దిశా నిర్దేశం చేస్తున్నట్లు సమాచారం.ప్రతిరోజు వివిధ వార్డుల్లో వివిధ పార్టీలో ఉన్న ద్వితీయ శ్రేణి నాయకులను జనసేన పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు.

# అమ్మపల్లి శ్రీసీతారాముల ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి







## స్వామి వారి కల్యాణ మహోత్సవాల్లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్

**శంషాబాద్,జనవరి25(సూర్యరేఖ)** అమ్మపల్లి శ్రీసీతారామచంద్రస్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.సీతారాముల పవిత్ర కల్యాణాన్ని భక్తిశ్రద్ధలతో తిలకించినట్లు వివరించారు. రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని నర్కుడ గ్రామంలోని చారిత్రాత్మక అమ్మపల్లి శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో స్వామివారి కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ వేడుకకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొని అనంతరం ఆలయ గర్భాలయంలోని మూలమూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి,వేద మంత్రోచ్ఛరణలతో వేద ఆశీర్వచనాలు అందజేశారు.అనంతరం తీర్థప్రసాదాలను అందజేసి స్వామివారి శేషవస్త్రాంతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...రథసప్తమి వంటి పవిత్రమైన రోజున అమ్మపల్లి రామచంద్రస్వామి కల్యాణాన్ని దర్శించుకోవడం భాగ్యమని,నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆ దేవుడిని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ నాయకత్వంలోనే దేశ అభివృద్ధి







**రాజేంద్రనగర్ నియోజకవర్గం కిస్మత్పూర్ మాజీ సర్పంచ్ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు అన్నపురెడ్డి భీమార్జున్ రెడ్డి**

**రాజేంద్రనగర్,జనవరి25(సూర్యరేఖ)**ంప్రధాని మోడీ నాయకత్వంలోనే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం కిస్మత్పూర్ మాజీ సర్పంచ్ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు అన్నపురెడ్డి భీమార్జున్ రెడ్డి అన్నారు. ఆదివారం రాజేంద్రనగర్ నియోజకవర్గం కిస్మత్పూర్ మాజీ సర్పంచ్ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు అన్నపురెడ్డి భీమార్జున్ రెడ్డి గృహంలో ప్రధాని మోడీ 130వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని రాష్ట్ర బీజేపీ ప్రధాన కార్యదర్శి తుల్లా వీరేందర్ గౌడ్,బీజేపీ తెలంగాణ సంస్థగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారిలతో కలిసి వీక్షించారు.ఈ సందర్భంగా అన్నపురెడ్డి భీమార్జున్ రెడ్డి మాట్లాడుతూ...ప్రజలు భారతీయ జనతా పార్టీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. దేశంలో జరుగుతున్న అభివృద్ధితో పాటు ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలను ప్రజలకు వివరించేందుకు మన్ కీ బాత్ కార్యక్రమం ఎంతో దోహదం చేస్తుందని అన్నారు.గతంలో ఏ ప్రధాని చేపట్టని విధంగా ఈ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని నిర్విరామంగా నిర్వహిస్తున్నారని,130 సార్లు మన్ కీ బాత్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలతో నిరంతరం మాట్లాడుతున్న ఏకైక ప్రధాని మోడీ వివరించారు.ఇదే తరహాలో ప్రజలతో పీఎం మోడీ మమేకమవుతూ అభివృద్ధిని ప్రజలకు తెలియజేయడం జరుగుతుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్,చేవెళ్ల పార్లమెంటు కన్వీనర్ మల్లారెడ్డి,శేఖర్ ముదిరాజ్,శ్రీధర్ రెడ్డి,మహేష్, సాయి,స్వామి,పలువురు బీజేపీ నేతలు పాల్గొన్నారు.

# మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ కళాకారుల కోసం తన వంతుగా కృషి చేస్తా





**అవసరమైతే సొంత నిధులతో భవన నిర్మాణం..**

**ఎమ్మెల్యే నవీన్ యాదవ్.**

**హైదరాబాద్,జనవరి25(సూర్యరేఖ)** కళాకారుల సమస్యల పరిష్కారం తాను ముందుండి పని చేస్తానని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ వివరించారు. తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ కళాకారులు ఎదుర్కొంటున్న సమస్యలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన వ్యాఖ్యానించారు. ఆదివారం తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ సర్వసభ్య సమావేశం మోతినగర్ కమ్యూనిటీ హాల్లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ రహమత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డిలు విచ్చేశారు.అనంతరం తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ కళాకారుల యూనియన్ అధ్యక్షులు రాజశేఖర్ మాట్లాడుతూ..యూనియన్ కళాకారుల అభివృద్ధి కోసం,వారికున్న ఇబ్బందులను సావధానంగా విని యూనియన్ కు ఉన్న సమస్యలను సభ వేదికగా ప్రసంగించారు. అంతేకాకుండా యూనియన్కి సొంత స్థలము కేటాయించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని భవన నిర్మాణానికి ఎమ్మెల్యే సహకారం ఎంతో ముఖ్యమన్నారు.అనంతరం జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ..తెలంగాణ మూవీ, టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ కళాకారులు ఎదుర్కొంటున్న సమస్యలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో పరిష్కరించడం జరుగుతుంద న్నారు. దీంతోపాటు కళాకారుల కోసం పక్క భవన నిర్మాన కోసం స్థలం కేటాయించి నిర్మించి ఇవ్వడం జరుగుతుందన్నారు.దాంతోపాటు భావన నిర్మాణానికి సొంత విరాళాన్ని ఇస్తానన్నారు. అందుకు యూనియన్ సభ్యులు హర్షద్వానాలు వ్యక్తం చేశారు.అనంతరం రహమత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి మాట్లాడుతూ..మీ యూనియన్ అభివృద్ధి కోసం సొంత స్థలం కోసం కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు.ఈ విషయంపై సర్వే చేయించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ రాజశేఖర్ జనరల్ సెక్రెటరీ నూకరాజు,ఆల్ కమిటీ చైర్మన్ నందూరి రాము ఎస్ఆర్ఎస్ ప్రసాద్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రాథోడ్,ఆర్గనైజ్ సెక్రెటరీ కేపీ రెడ్డి,జాయింట్ సెక్రెటరీ రామ్మోహన్,జాయింట్ సెక్రెటరీ రజిని,శ్రీకాళ,ఈసీ కమిటీ సభ్యులు సౌదామిని మాధురి పద్మ నాగమణి,వర్షిత,మలాది కుటుంబ శర్మ,వాలి సత్య ప్రకాష్, సంజీవరావు అకెళ్ళ గోపాలకృష్ణ,ర్యాలీ మోహన్ రావు వెంకటేశ్వరరావు, పిఆర్ఓ గోంగూర శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.

## ఘనంగా శివ పడిపూజ మహోత్సవం..

**మార్మోగిన శివ నామస్మరణ..**



**రాజేంద్రనగర్,జనవరి25(సూర్యరేఖ)** మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని పద్మశాలిపురం శ్రీకేదారేశ్వరా దేవాలయంలో ఆదివారం గురు స్వామి బుగ్గయ్య ఆధ్వర్యంలో శివమహాపూజ ఘనంగా నిర్వహించారు.ద్వాదశ జ్యోతిర్లింగం మహాపూజను భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు.శివ స్వాముల భజనలతో దేవాలయం ప్రాంగణం మారు మ్రోగింది. అనంతరం శివలింగాల మహాపూజ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గురుస్వాములు శివస్వాములు ప్రజలందరు సుఖసంతోషాలతో జీవించాలని సంకల్పం చేశారు.అన్నదాన ప్రభువు బండా రాజేష్ యాదవ్ ను శివస్వాములు ఘనంగా సన్మానించారు. పూజ కార్యక్రమాలలో గుమ్మడి కుమార్,మహేష్, సరిత, శేఖర్, సత్యనారాయణ శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలలో పర్మినెంట్ ఉపాధ్యాయులను నియమించండి..

**మంత్రి అడ్లూరికి విన్నపం**

**జగన్నాథ్ పూర్ మాజీ ఎంపీటీసీ ఆత్రం బీర్సావ్**



**రాయికల్,జనవరి25(సూర్యరేఖ)** జగిత్యాల జిల్లాలోని రాయికల్ మండలం బోర్నపల్లి జగనాథ్పూర్,బిర్పూర్ మండలంలోని చిత్రవేణి గూడెం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల,ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల వసతిగృహాలలో ఒకే ఒక్కరు పేర్మినెంట్ ఉపాధ్యాయుడు ఎం.శ్రీనివాస్ ఇంచార్జర్ గా కొనసాగుతున్నాడు.మిగితా వారు కాంటిజెంట్ ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు. కావున పర్మినెంట్ స్టాఫ్ ను నియమించాలని మాజీ ఎంపీటీసీ సర్పంచ్ జగన్నాథ్ పూర్ ఆత్రం విజయ బీర్సావ్ మాజీ సర్పంచ్ సీడం బీమ్ విక్రమ్,మారుతి, చిత్రవేనిగూడెం మంగల గోండు గూడెం సర్పంచు రామచందర్,లు కోరారు.

## ఇంటర్నేషనల్ యోగా బుక్ ఆఫ్ రికార్డు నెలకొల్పిన మద్ది శంకర్

**24 గంటలలో 1468 సూర్య నమస్కారాల సెట్స్..**




**మందమర్రి,జనవరి25(సూర్యరేఖ)** రథ సప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని 24 గంటలలో 1468 సూర్య నమస్కారాల సెట్స్ పూర్తి చేసి ఇంటర్నేషనల్ యోగా బుక్ ఆఫ్ రికార్డు సాధించాడు.మందమర్రి పట్టణానికి చెందిన యోగా సాధకుడు మద్ది శంకర్ పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన సూర్య జయతిరథ సప్తమి కార్యక్రమంలో బాగంగా శనివారం ఉదయం 7గంటల నుండి ఆదివారం 7 గంటల వరకు సూర్య భగవానుడికి అంకితంగా 1468ల సాహసోపేతమైన సూర్యా నమస్కారాల సెట్స్ ను పూర్తి చేసి ఇంటర్నేషనల్ యోగా బుక్ ఆఫ్ రికార్డు యోగా అభ్యాసకుడు మద్ది శంకర్ నెలకొల్పాడు. ఆదివారం నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ చేతుల మీదుగా మద్ది శంకర్ ను,అలాగే మరొక యోగా సాధకుడు రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన బెల్లంపల్లి డివిజన్ పోలీస్ డిపార్ట్ మెంట్ కు చెందిన మూషిని వెంకటేష్ లను ఘనంగా సత్కరించి అవార్డ్స్ ప్రధానం చేశారు.అనంతరం జిఎం.రాధాకృష్ణ మాట్లాడుతూ సూర్య భగవానుడి ఆశీస్సులతో సాహసోపేతంగా 24గంటల పాటు సూర్య నమస్కారాల యజ్ఞాన్ని దిగ్విజయంగా పూర్తి చేయడం పట్ల వీరిని ప్రత్యేకంగా అభినందించారు. యోగా కేవలం వ్యాయమం కాకుండా శరీరం, మనస్సు,ఆత్మల సమన్వయం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం,మోక్షం సాధించే మార్గం యోగా అని అన్నారు.ఋషులు,గురువులు అందించిన గొప్ప విద్య యోగ అని,ప్రతి ఒక్కరు విధిగా సూర్య నమస్కారాలను అలవర్చుకున్నట్లయితే అనారోగ్యం అనేది మీ దరి చేరదని అన్నారు.ఈ సందర్భంగా యోగ గురువులు,సాధకులు మాట్లాడుతూ...యోగ కేవలం వ్యాయామం కాకుండా శరీరం,మనస్సు, ఆత్మల సమన్వయం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం మోక్షం సాధించే ఒక ఆధ్యాత్మిక సాధన మార్గమని అన్నారు. చేపట్టిన ఈ కార్యక్రమం మహాయజ్ఞంల ముందుకు సాగేందుకు సహచరులు భాగస్వామ్యం కావడం సంతోషకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎఐటియుసి ఏరియా బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ ప్రముఖ యోగా గురువు కొంపెల్లి రమేష్,ముల్కల్ల శంకర్, సదానందం శ్రీలత, రాజమణి కృష్ణవేణి రమాదేవి,హరిణి,యోగా సాధకులు పట్టణ నాయకులు పట్టణ పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## 'శంబాల'తోనే మంచి గుర్తింపు వచ్చిందంటున్న శివకార్తీక్



ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా యాక్టర్‌గా సిల్వర్ స్క్రీన్‌పై కనిపించాలంటే చాలా కష్టాలు పడాలి. ఎన్ని కష్టాలు పడ్డా ఒక్కోసారి అవకాశం దొరుకుతుందనే భరోసా కూడా ఉండదు. సినీ ఇండస్ట్రీలో అవకాశాలు రావడం, వచ్చిన అవకాశాన్ని నిలబెట్టుకోవడం అంత సులభమైన విషయమేం కాదు. ఆత్మ విశ్వాసంతో ముందుకెళ్తూ వచ్చిన అవకాశాలను వినియోగించుకుంటూ నటుడిగా తనను తాను నిరూపించుకునే ప్రయత్నంలో ఉన్న వ్యక్తుల్లో ఒకడు శివ కార్తీక్. ఈ నటుడు కెరీర్‌లో చాలా సినిమాలు చేసినప్పటికీ ఆదిసాయికుమార్‌తో కలిసి నంటించిన శంబాల తనకు మంచి గుర్తింపునిచ్చిందని అంటున్నాడు.

## కొత్త సినిమా ప్రకటించిన నితిన్.. దర్శకుడు ఎవరంటే?



కొంతకాలంగా ట్రాక్ తప్పిన హీరో నితిన్ కొత్త సినిమా ప్రకటించాడు. దర్శకుడు విఐ ఆనంద్‌తో సినిమా చేస్తున్నట్లు ప్రకటించాడు. ఇది నితిన్ కెరీర్‌లో 36వ సినిమాగా రాబోతోంది. ఈ మేరకు ఓ ఫోటో షేర్ చేశాడు. నో బాడీ నో రూల్స్.. వాస్తవ నిబంధనలు ఇప్పుడే మారిపోయాయి. నా సోదరులు దర్శకుడు ఆనంద్, నిర్మాత శ్రీనివాస్‌గారితో ప్రయాణం చేయడానికి ఆతృతగా ఎదురుచూస్తున్నాను అని రాసుకొచ్చాడు.

ఎల్లమ్మ చేజారె..

పోస్టర్‌లో నితిన్ సిగరెట్ తాగుతున్నట్లుగా చూపించారు. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి ఈ మూవీ నిర్మించనున్నాడు. నిజానికి నితిన్ బలగం వేణుతో ఎల్లమ్మ సినిమా చేయాల్సింది. కానీ, ఆ ప్రాజెక్టు అతడి నుంచి చేజారి దేవిశ్రీప్రసాద్‌ను వరించింది. ఏదేమైనా ఆనంద్ డైరెక్షన్‌లో నితిన్ హిట్టు కొడతాడేమో చూడాలి! వీఐ ఆనంద్.. హృదయం ఎక్కడున్నాది, టైగర్, ఎక్కడికి పోతావు చిన్నవాడ, ఒక్క క్షణం, డిస్కోరాజా, ఊరు పేర భైరవకోన వంటి సినిమాలు తెరకెక్కించాడు.



## వైట్ డ్రెస్‌లో క్యూట్ లుక్స్.. అందాలతో గత్తర లేపుతున్న రకుల్..



అందాల చిన్నది రకుల్ పెళ్లి తర్వాత గ్లామర్ డోస్ మరింత పెంచింది. సినిమాల పరంగా దూకుడుగా లేకపోయినప్పటికీ, సోషల్ మీడియాలో మాత్రం ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటూ తన అంద చందాలతో అభిమానుల మనసు దోచుకుంటుంది. తాజాగా ఈ బ్యూటీ వైట్ డ్రెస్‌లో క్యూట్ లుక్స్‌తో ప్రతి ఒక్కరి మనసు దోచేస్తుంది. ఇక ఈ బ్యూటీకి ఈ మూవీ తర్వాత విపరీతమైన పాపులారిటీ రావడంతో వరసగా టాలీవుడ్ స్టార్ హీరోల సరసన అవకాశాలు అందుకొని, స్టార్ హీరోయిన్‌గా సత్తా చాటింది. తెలుగులో చాలా మంది స్టార్ హీరోల సరసన నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో తెలుగు అభిమానుల మనసు దోచుకొని, తన కంటూ ఓ ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకుంది. ప్రతి ఒక్కరినీ తన గ్లామర్‌తో కట్టి పడేసింది. కానీ అనుకోకుండా తెలుగు ఇండస్ట్రీకి దూరమైంది అనే చెప్పాలి ఈ బ్యూటీ. కెరీర్ మంచి స్టేజ్‌లో ఉండగానే బాలీవుడ్ చక్కేసింది ఈ బ్యూటీ. దీంతో తెలుగులో అవకాశాలు తగ్గాయి. అక్కడ కొన్ని రోజుల పాటు వరసగా సినిమాలు చేసి మంచి గుర్తింపు సంపాదించుకుంది ఈ చిన్నది. తర్వాత బాలీవుడ్ నిర్మాతను ప్రేమించి, గోవాలో ఘనంగా వివాహం చేసుకుంది. ఇక ఈ ముద్దుగుమ్మకు వివాహం తర్వాత ఎక్కువగా అవకాశాలు రాకపోవడంతో, బిజినెస్‌లపై ఫోకస్ చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ చిన్న దానికి బ్యాడ్ టైం నడుస్తోంది. వరస సినిమాలతో హిట్స్ ఇచ్చినప్పటికీ, ప్రస్తుతం చేతిలో అవకాశాలు లేకపోయాయి. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ ముద్దుగుమ్మ తాజాగా వైట్ కలర్ డ్రెస్‌లో ఉన్న ఫొటోస్ షేర్ చేసింది. ఇవ అభిమానులను తెగ ఆకట్టుకుంటున్నాయి.

## మాస్ రాజా ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్ రిపబ్లిక్ డే రోజున ఆర్77 సర్ ప్రైజ్!




మాస్ మహారాజా రవితేజ, క్లాస్ సినిమాల దర్శకుడు శివ నిర్వాణ క్రేజీ కాంబినేషన్‌లో సరికొత్త చిత్రం పట్టాలెక్కడానికి సిద్ధమైంది. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్న ఈ భారీ యాక్షన్ డ్రామాకు ఆర్77 అనే వర్కింగ్ టైటిల్ పెట్టారు మేకర్స్. రిపబ్లిక్ డే కానుకగా సోమవారం ఉదయం 10 గంటలకు ఈ సినిమా అధికారిక టైటిల్ మరియు ఫస్ట్ లుక్‌ను చిత్ర యూనిట్ ఘనంగా విడుదల చేయనుంది. ప్రస్తుతం ఈ చిత్రానికి 'ఇరుముడి' అనే టైటిల్‌ను ఖరారు చేసే ఆలోచనలో ఉన్నట్లు టాలీవుడ్ సమాచారం. సాధారణంగా శివ నిర్వాణ సినిమాల్లో ఉండే సున్నితమైన ప్రేమకథల కంటే భిన్నంగా, ఇది ఒక పవర్‌ఫుల్ యాక్షన్ రివెంజ్ డ్రామాగా తెరకెక్కుతోంది. తన కూతురిని కాపాడుకోవడం కోసం ఒక తండ్రి చేసే పోరాటం, అతని విముక్తి ప్రయాణం చుట్టూ ఈ కథ నడవనుంది. ఇందులో రవితేజ సరసన హీరోయిన్‌గా ప్రియా భవాని శంకర్ నటిస్తుండగా, తమిళ సంగీత దర్శకుడు జీవీ ప్రకాష్ కుమార్ స్వరాలు సమకూరుస్తున్నారు. 'నిన్ను కోరి', 'మజిలీ' వంటి విజయాల తర్వాత 'ఖుషి'తో మిశ్రమ ఫలితాన్ని అందుకున్న శివ నిర్వాణ, ఈ సినిమాతో ఎలాగైనా భారీ హిట్ కొట్టాలనే పట్టుదలతో ఉన్నారు. సంక్రాంతికి 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' సినిమాతో సందడి చేసిన రవితేజ, ఇప్పుడు ఈ సరికొత్త మాస్ అండ్ ఎమోషనల్ సబ్జెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు.



## పద్మ పురస్కారాలు.. నటకిరీటి రాజేంద్రప్రసాద్‌కు పద్మశ్రీ

కేంద్రప్రభుత్వం పద్మ పురస్కారాలను ప్రకటించింది. కేంద్రం ఐదుగురిని పద్మవిభూషణ్, 13 మందిని పద్మ భూషణ్, 113 మందిని పద్మశ్రీకి ఎంపిక చేసింది. తెలుగు రాష్ట్రాల నుంచి 11 మందికి పద్మ పురస్కారాలున్నాయి.

ఏపీకి చెందిన నలుగురు, తెలంగాణకు చెందిన ఏడుగురిని కేంద్రం పద్మ పురస్కారాలకు ఎంపిక చేసింది. సినీ రంగం నుంచి నటకిరీటీ రాజేంద్రప్రసాద్, మమ్ముట్టి, దివంగత బాలీవుడ్ యాక్టర్ ధర్మేంద్ర, మురళీమోహన్ పద్మ పురస్కారాలకు ఎంపికైన వారిలో ఉన్నారు.

కళా విభాగంలో పద్మపురస్కారాలు ఇలా..

నటకిరీటి రాజేంద్రప్రసాద్‌కు (ఏపీ) -పద్మశ్రీ దీపికారెడ్డి (తెలంగాణ)- పద్మశ్రీ (కళారంగం)

మాగంటి మురళీమోహన్ (ఏపీ)-పద్మశ్రీ మలయాళ నటుడు మమ్ముట్టికి పద్మభూషణ్

దివంగత బాలీవుడ్ యాక్టర్ ధర్మేంద్ర -పద్మ విభూషణ్ తమిళ నటుడు ఆర్ మాధవన్- పద్మశ్రీ

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,